కర్నూలు | నంద్యాల

వార్త

24 ఏప్రిల్, 2025 గురువారం పేజీలు 4

## ప్రసూతి మరణాలు జరగకూడదు : జిల్లా కలెక్టర్



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః** ప్రసూతి మరణాలు సంభవించకుండా తల్లులకు సరైన సమయంలో వైద్యసేవలు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా వైద్యాధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రసూతి మరణాలకు సంబంధించిన జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్నినిర్వహించారు. ఈసందర భంగా అక్టోబరు 22 నుండి ఫిబ్రవరి 13 వరకు సంభవించిన ఆరు మాతృ మరణాలకు సంబంధించి నివేదికలను పరిశీలిస్తు మాతృ మరణాలు ఎలా జరిగాయి వాటి కారణాలు ఏమిటని కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులను, ఎఎన్‌ఎంలను ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి బిపి, హిమోగ్లోబిన్ బరువు, తదితర అంశాలతో పాటు గర్భవతులుగా రిజిష్టర్ అయినప్పటికి అంగన్‌వాడి నుండి వర్కర్లు, ఏఎన్‌ఎంలు, మెడికల్ అఫీసర్లు ఏవిధమైన పోషకారం, చికిత్స అందించారు అని క్షుణ్ణంగా పరిశీలించి కమిటీ సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసకున్నారు. మాతృమరణాలకు సంబంధించి క్లిష్టమైన కేసులు ఏమైనా ఉంటే కమిటీ మెంబర్లు ఖచ్చితంగా సంబంధిత హాస్పిటల్‌ను తనిఖీచేసి వైద్యసిబ్బందితో మాట్లాడి నివేదిక అందజేయాలని కలెక్టర్ అదేశించారు. నివేదికను బట్టి తగిన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని సూచించారు. గర్భిణీ స్త్రీలకు 8, 9 నెలల్లో ప్రతివారం పరీక్షలు నిర్వహించి వారు ఆరోగ‌ ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శాంతికళ, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## పంప్‌హౌస్‌ను ఆకస్మిక తనిఖీ

**– అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ఎమ్మెల్యే**

**కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః** కొన్నిరోజులుగా కల్లూరు అర్బన్ పరిధిలోని 16వ వార్డులలో గత కొన్నిరోజులుగా తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ ్బంది పడడం వల్ల ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దృష్టికిరావడంతో ఆశోక్‌నగర్ పంప్‌హౌస్ మరియు మునగాలపాటు సమ్మర్‌సో ్టరేజ్ ట్యాంకును అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చాల సందార్భల్లో తెలియజేసినా పెడచేవిన పట్టారని అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరాలో ఇబ్బది లేకుండా చూడాలని తాగునీటి సరఫరా సమయాన్ని పెంచాలని అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కల్లూరు అర్బన్ కనీ ్వనర్ పెరుగుపురుశోత్తమ్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, వాణిజ్యం విభాగ అధ్యక్షుడు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏబీఆర్ నుండి.. మట్టి తరలింపు..!

● అనుమతులు ఉన్నాయా..!?



**అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ ద్వారా.. మండలానికి పెద్దగా ఉపయోగం లేకున్నా.. పరిసర ప్రాంతాల రైతులకు ఆ నీరు ఎంతో ఉపయోగకరంగా ఉంది. అయితే రిజర్వాయర్ మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో దాదాపు నాలుగు సంవత్సరాలుగా రిజర్వాయర్లో నీరు నిల్వ చేయలేకపోతున్నారు. రిజర్వాయర్లో చుక్క నీరు లేక విశాల మైదానంలో కనబడుతుంది. కానీ పొక్లిన్ ద్వారా రిజర్వాయర్ లోని మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మరి రిజర్వాయర్ నుండి మట్టిని తరలించవచ్చా? అధికారులు అనుమతులు ఇచ్చారా, మరి అలాంటప్పుడు మట్టి తవ్వకాలు ఎలా మొదలయ్యాయి.**

**మిడుతూరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మిడుతూరు మండలంలో 3600 ఎకరాల విస్తీర్ణంలో అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ నిర్మాణం జరిగింది. ఈ రిజర్వాయర్ నుండి కడప వరకు సాగునీరు, తాగునీటితో కాల్వ ద్వారా సరఫరా అవుతుంది. అయితే రిజర్వాయర్ నుండి మిడుతూరు మండలానికి ఎలాంటి ఉపయోగం లేదు. రిజర్వా యర్ పరిసర ప్రాంతాలలో అవకాశం ఉంటే మోటార్ల ద్వారా నీరు ఉపయోగించుకునే వీలుంటుంది కానీ ప్రత్యక్షంగా ఎలాంటి సాగునీరు అంది అవకాశం ఉండదు. అయితే దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రివిట్మెంట్ కట్ట కుంగి పోవడంతో తాత్కాలికంగా నీరు నిల్వ కార్యక్రమానికి నిలిపివేశారు. మొదట అనుకున్న దానికంటే ఎక్కువ నిధులు ఖర్చు పెట్టాల్సి రావడం, ఆ నిధులు సక్రమంగా రాకపోవడంతో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు. రోజులు గడుస్తున్నాయి, పనుల అంచనా విలువ రోజురోజుకు పెరుగుతూ మూడు కోట్ల నుండి 40 కోట్లు మంజూరు అయితే గాని పనులు మొదలు పెట్టలేని పరిస్థితి నెలకొంది. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ రివిట్మెంట్ కట్ట కుంగిపోగా నిధుల సమస్యతో పనులు వేగంగా జరగలేదు. చివరికి అసెంబ్లీ ఎన్నికలకు అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమస్య పార్టీలకు ఆయుధంగా మారింది. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక వెంటనే రిజర్వాయర్ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ పనులు మొదలు కావడంలేదని స్థానికులు అంటున్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల నుండి సమస్య పరిష్కారం కావడం లేదు. దీంతో పలువురు కన్ను రిజర్వాయర్ మట్టిపై పడింది. రిజర్వాయర్ మైదానంలో కనబడడంతో మట్టిని తవ్వి తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇలా ఒకరు మొదలుపెట్టాక మరొకరు మొదలుపెట్టడం రివాజు. మరి మట్టిని తవ్వి తరలిస్తున్న వారు సంబంధిత అధికారులతో అనుమతి తీసుకున్నారా లేదా అసలు రిజర్వాయర్ నుండి మట్టినితవ్వి ఇతర ప్రాంతానికి తరలించవచ్చా ఈవిషయాలపై పూర్తి స్థాయిలో సమాచారం కోసం డి ఈ మోహన్ రావును వివరాలు అడిగే ప్రయత్నం చేయగా సెల్ ఫోను అందుబాటులోలేదు. ఇప్పటికే రిజర్వాయర్ మదమ్మతులు చేపడతారా లేదా అని అనుమానంతో రైతులు కొట్టుమిట్టాడుతుండగా, ఇలా రిజర్వాయర్ నుండి మట్టిని తరలించే పని ప్రారంభమైతే పరిస్థితి ఎంతవరకు వెళ్తుందో ఊహించడం కష్టం. మట్టి తరలింపులో ఇప్పటికే మద్దిగుండం చెరువు సమస్య తీవ్ర స్థాయిలో ఉంది. మద్దిగుండం చెరువు 250 ఎకరాలు విస్తీర్ణంలో ఉండగా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 3600 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మరి మట్టి తరలింపు కొనసాగితే ఇక్కడ ఎలాంటి పరిస్థితి నెలకొంటుందో ఊహించడం కష్టం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రిజర్వాయర్ నుండి మట్టిని తరలించుకోవడం పై ఒక ప్రకటన చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే నిరంతరం రిజర్వాయర్లో సమస్య మొదలై శాంతి భద్రతలకు ఇబ్బంది కలిగించే అవకాశం లేకపోలేదు.



## బెరవాణి చెరువులో.. తవ్వకాలు ఆపాలి..!



**– గోపవరం గ్రామరైతుల ఆందోళన**

**నంద్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం గోపవరం గ్రామరైతులు బుదవారం ఆందోళనకు దిగారు. గాజులపల్లె వద్ద బ్రాడ్‌గేజ్ పనులకు గోపవరం భైరవాణి చెరువు మట్టిని వినియోగించేందుకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని గోపవరం గ్రామంలో మన గ్రామం-మన చెరువు-మనహక్కు నినాదంతో గోపవరం గ్రామరైతుసంఘం, ప్రజాసంఘాలు ఆందోళనకు దిగాయి. తమ గ్రామంలో చెరువులో తవ్వకాలు చేస్తే సాగునీరు, తాగునీరు ఉండదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి నష్టం జరిగే అనుమతులను రద్దు చేయాలని కోరుతూ భైరవాణి చెరువును కాపాడాలని గ్రామస్తులు, గ్రామరైతులు ఏకత్రాటిపైకి వచ్చి ఆందోళన చేపట్టారు.



## పదవతరగతిలో.. 66శాతం ఉత్తీర్ణత

**: 25వ స్థానంలో..కర్నూలు జిల్లా**
**: తెలుగులో 100కు100 సాధించిన వారు 91 మంది విద్యార్థులు**



**కర్నూలు విద్య ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** పదవతరగతి ఫలితాల్లో కర్నూల్ జిల్లాలో అంచలంచెలుగా మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో కరవు వలసలను ఎదుర్కొని విద్యార్థులు పరీక్షల్లో 66 శాతం మంది పాసవ్వడం పట్ల హర్షం వ్యక్తం అవుతున్నది. ఈ ఫలితాల్లో తెలుగులో 100/100 మార్కులు సాధించి 91 మంది కర్నూలు జిల్లా విద్యార్థులు చరిత్ర సృష్టించారు. ఇది రాష్ట్ర చరిత్రలో సంచలనంగా భావిసుచవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించగలరని నిరూపించారు. దీనికి ఉదాహరణగా ప్రభుత్వ పాఠశాలల్లో షేక్.హర్షయ బి.క్యాంప్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 586 మార్కులు తెచ్చుకుంది. జిల్లా పరిషత్ యాజమాన్యంలో జడ్పీ హైస్కూల్ వీవర్స్ కాలనీ కర్నూల్ పాఠశాలకు చెందిన ఏం. ప్రేమ్ గణేష్ 588 మార్కులు తెచ్చుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల విషయానికొస్తే ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయి లిఖిత 595 మార్కులు తెచ్చుకున్నది. ప్రైవేట్ పాఠశాలల్లో 597 మార్కులతో ఏడు మంది విద్యార్థులు పాసయ్యారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షల్లో 66 విద్యార్థులు పాసయ్యారు. కరోనా అనంతరం గత నాలుగేళ్లలో తొలి ఏడాది 52 , 58 , 62 రాగా ఈఏడాది 66 పాసయ్యారు. పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడమైనది. ఏపీ మోడల్ స్కూల్ జిల్లా వ్యాప్తంగా 69.76 పాస్ అయ్యారు. ఇందులో 583 మార్కులతో కోడుమూరు మోడల్ స్కూల్ విద్యార్థి సోహెల్ పాసయ్యారు. బీసీ వెల్ఫేర్ పాఠశాలల్లో జిల్లావ్యాప్తంగా 97.35 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇందులో592 మార్కులతో వెల్దుర్తి కి చెందిన జి .హసియా పాసయ్యారు. కేజీబీవి పాఠశాలల్లో 79.14 పాసయ్యారు. ఇందులో కేజీబీవీ పంచలింగాలకు చెందిన వై. దేవిక 576 మార్కులతో పాసయ్యింది. ఎయిడెడ్ పాఠశాలల్లో 54 పాసయ్యారు. ఏపీఆర్ఎస్ లో 96.25 పాసయ్యారు. ఇందులో 592 శ్రీనిత్యా పంచలింగాల బాలిక పాసయ్యింది. ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ లో 88.78 పాసయ్యారు. ఇందులో బీ క్యాంప్ పాఠశాలకు చెందిన ఏం. ప్రమీల 587 మార్కులతో పాసయింది.ట్రైబల్ పాఠశాలల్లో 65.93 పాసయ్యారు. ఇందులో ఆలూరుకు చెందిన 564 మార్కులతో పాసయ్యింది. జిల్లావ్యాప్తంగా 16457 మంది బాలురు, 14988 మంది బాలికలు మొత్తం 31445 మంది పరీక్షకు నమోదు చేసుకోగా పరీక్షకు 16324 బాలురు, బాలికలు 14859 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 60.37 బాలురు, 72.21 మంది బాలికలు పాసయ్యారు. సబ్జెక్టుల విషయానికొస్తే తెలుగు 91.24 హిందీ 98.98 , ఇంగ్లీష్ 85.01 , గణితం 75.88 , జనరల్ సైన్స్ 78.71 , సాంఘిక శాస్త్రం 86.41 పాసయ్యారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు ఈనెల 24 నుండి 30 వరకు చెల్లించాలి. రు. 50 ఆలస్య రుసుముతో పరీక్షకు ఒకరోజు ముందు వరకు చెల్లించవచ్చు. పరీక్ష ఫీజు 3 సబ్జెక్టుల వరకు రు.110 రూపాయలు, 3 కంటే ఎక్కువ సబ్జెక్టులకు రు.125 చెల్లించాలి. అలాగే రికౌంటింగ్ కొరకు ప్రతి సబ్జెక్టు రు.500/, రీవెరిఫికేషన్ కొరకు రు.1000/ ఆయా పాఠశాలల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాధికారి యస్.శ్యామ్యూల్‌పాల్ తెలిపారు.

## వైఎస్సార్‌సీపీ పార్టీ ఆధ్వర్యంలో.. శాంతియుత ర్యాలీ

**కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః** వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన జమ్ముకాశ్మీర్ లోని పహల్‌గామ్ బైసాన్ ప్రాంతంలో భారతీయ పరా ్యటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తు వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం కర్నూలు వైసీపీ పార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి మరియు వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద శాంతికలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల కాల్పుల దాడిని హేయమైన చర్య అని అమాయకులను బలితీసుకున్నారని ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాల్సిందిగా ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతికలగాలని వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# యాపారం..మొదలైంది..!

- ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్లలో అడ్మిషన్లు ప్రారంభం
- విద్యా సంవత్సరం ముగియకనే సందడి
- పిల్లలను చేర్చకపోతే జీతంలో కోతలు
- విద్యా ఆర్హత లేని టీచర్లతో విద్యా భోదన
- చోద్యం చూస్తున్న విద్యాశాఖాధికారులు



• వివరాలు 2లో





**ఫీజు కట్టండి, బుక్స్‌కొనుక్కోండి. విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రైవేట్ స్కూళ్ల వద్ద ఈ మాటలు సర్వ సాధారణం. కానీ రెండు నెలల ముందే ఈ మాటలు తల్లిదండ్రులకు కర్ణకఠోరమని పిస్తున్నాయి. విద్యా సంవత్సరం ముగియడానికి ఇంకా రెండు నెలల సమయం ఉంది. కానీ కొన్ని కార్పోరేట్, ప్రైవేట్ స్కూళ్లలో అప్పుడే బుక్కుల వ్యాపారం మొదలెట్టేశారు. 2025-26 విద్యా ఏడాదికి ఇప్పటి నుంచే ముందస్తు అడ్మిషన్ల పేరుతో వ్యాపారం మొదలెట్టారు. దీనికి కార్పోరేట్, ప్రైవేట్ స్కూళ్లలో పనిచేసే టీచర్లు బలి అవుతున్నారు. క్లాసులు చెప్పడం అటుంచితే, అడ్మిషన్ల టార్గెట్‌తో వేధిస్తున్నారు.**

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

**– సిబ్బందికి అడ్మిషన్ల వేధింపులు**

ఎమ్మిగనూరు పట్టణంలో కార్పోరేట్, ప్రైవేట్ స్కూళ్లలో పనిచేసే సిబ్బందికి అప్పుడే అడ్మిషన్ల కష్టాలు మొదలయ్యాయి. పట్టణంలో దాదాపు ఆధిక సంఖ్యలో కార్పోరేట్, ప్రైవేట్ స్కూళ్లు ఉన్నాయి. వేలల్లో విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. అధికారిక లెక్కల మేరకు వందల్లో టీచర్లు పని చేస్తున్నారు. అనధికారికంగా విద్యా ఆర్హత లేని టీచర్లు విద్యా భోదన అందిస్తున్నాట్లు సమాచారం. అయితే టీచర్లను కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు అడ్మిషన్లు ఉత్తత్తి చేసే యంత్రాల్లా చూస్తున్నారు. ప్రతి టీచర్‌కు ముందస్తు అడ్మిషన్ల టార్గెట్ ఇస్తున్నారు. వచ్చే ఏడాది అడ్మిషన్లు చేయకుంటే ఉద్యోగాలు ఉండవంటూ హెచ్చరిస్తున్నట్లు సమాచారం. వారిని హాస్టల్ అడ్మిషన్లు, డేస్కార్ అడ్మిషన్లు సైతం తప్పనిసరిగా చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందంటా.? లేక ఇల్లిలు తిరిగి చేస్తారో మారు తెలియదు..మీకిచ్చిన టార్గెట్ పూర్తి చేయాల్సిందే అని వేధిస్తున్నట్లు తెలుస్తుంది. ఈక్రమంలోనే రెండో శనివారం, ఆదివారం కూడా సెలవులు ఇవ్వకుండా పాఠశాలలకు రపిస్తున్నారు. దీంతో కుటుంబాలను వదిలి వారం మొత్తం జీవితాలను పాఠశాలకే అంకితం చేయాల్సిన దుస్థితిని చాలా ప్రైవేట్ స్కూళ్ల సిబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇంతటితో ఆగక అడ్మిషన్ల టార్గెట్ చేయకుంటే జీతాలు నిలిపేస్తామని, కోత విధిస్తామని బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇచ్చే అరకొర జీతాల్లో కూడా కోత పెడితే ఎలా బదికేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొందరు టీచర్లకు జీతాల్లో కోత పెట్టి, వాళ్లకు తోచినంత చేతిలో పెట్టినట్లు తెలిసింది.

**– ముందే.బుక్స్,ఫీజులు..!**

ముందస్తు అడ్మిషన్లు చేయడమే కాకుండా ఇప్పటికే స్కూళ్లలో ఉన్న పిల్లలు జారిపోకుండా ఫీజులు కట్టించుకుని, బుక్స్ అంటగట్టి ఇరికించుకుంటున్నారు. పలుకార్పొరేట్ స్కూళ్లలో డే స్కాలర్ విద్యార్థులకు ఒక ఫీజు, హస్టల్ విద్యార్థులకు ఒకరమైన అడ్మిషన్ల ఫీజులుగా గుంజుకుంటున్నారు. పుస్తకాల కోసం అని వేల రూపాయలు లాగేస్తున్నారు. 9వతరగతి పూర్తయిన విద్యార్థుకు 10వ తరగతికి అడ్మిషన్‌ను ముందే కన్ఫర్మ్ చేసుకుంటున్నారు. అయితే చాలా కార్పోరేట్, ప్రైవేట్ స్కూళ్లలో 2025-26 అడ్మిషన్ల కోసం ఇప్పటి నుంచే పుస్తకాలు, అడ్మిషన్లు అంటూ కౌంటర్లు , దుకాణాలు తెరిచినా..జిల్లా విద్యాశాఖాధికారులు మాత్రం నిద్రమత్తులో జోగుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– కేసులు నమోదు చేయాలి..**

బిసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నరసన్న విద్యా సంవత్సరం ఇంకా రెండు నెలలు ఉండగా ఇప్పటి నుంచే రాబోయే ఏడాదికి అడ్మిషన్లు చేయాలంటే పాఠశాల సిబ్బందిపై, టీచర్లపై ఒత్తిడి తెస్తున్నారు. ముందసు ్త అడ్మిషన్లు చేయరాదంటూ ప్రభుత ్వం నుంచి ఆదేశాలున్నా, వాటిని బేఖాతరు చేస్తూ విచ్చల విడిగా సాగిస్తున్నారు. ముందస్తు అడ్మిషన్లు కోసం టీచర్లను, సిబ్బందిని ఒత్తిడి చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యలపై కేసులు నమోదు చేయాలి.

## గడువు ముగిసిన పోస్టల్ ఏటియంలతో.. ఖాతాదారులు ఇక్కట్లు..!



**నంద్యాలజిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలమండలం, సుండిపెంట గ్రామంలో గల తపాలశాఖ ఖాతాదారులకు ఇచ్చిన ఏటియంలు గడువు ముగిసి అవి పనిచేయకపోవడంతో ఖాతాదారులు ఇక్కట్లు పడుతున్నారు. తపాలశాఖలో ఖాతాదారులు తమ అకౌంటులో ఉన్న సోమ్మును ఏటియం ద్వారా నగదు తీసుకోవాలంటే అవస్థలు తప్పడంలేదని కొందరు ఖాతాధారులు తమ అవేదనను వెల్లబుచ్చుతున్నారు. ఈక్రమంలోనే కొత్తగా ఖాతాదారులు అకౌంటును ప్రారంబించుకున్నప్పటికి వారికి కూడా నెలల తరబడి గడచిన ఏటియంలు ఖాతాధారులకు ఇవ్వడం లేదని తపాలశాఖ అధికారులకు తెలిపిన పలితం సూన్యం అని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి.**

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్23, ప్రబాతవార్త :** కేంద్ర సర్కారు అదీనంలో ఉండే తపాలశాఖ పరిస్థితి ఈ విధంగా దాపురించడం ఏమిటి అని ఖాతాధారులు పెదవి విరుస్తున్నారు. స్థానిక తపాలశాఖ అధికారులను ఖాతాధారులు ఏటియంలు గురించి అడిగితే మాపై కార్యలయం నుండి రావాలని నెలల తరబడి సాకులు చెప్తుకాలం వేల్లబుచ్చుతున్నారని మండిపడుతున్నారు. తపాలశాఖలో ఖాతాదారులకు అవసరమైన ఏటియంలను అందబాటులో ఉంచకపోతే ఖాతాదారుల సంఖ్యా కూడా క్రమేనా తగ్గిపోయే అవకాశం లేకపోలేదు. తపాలశాఖ ఉన్నాతాధికారులు స్పదించి సుండి పెంట తపాళశాఖ ఖాతాదారులకు అవసరమైనన్ని ఏటియంలను అందుబాటులో ఉంచాలని పలువురు ఖాతాదారులు కొరుతున్నారు.

**ఇన్‌చార్జ్‌పోసు ్టమాస్టర్ వివరణ:** ఏటియంల కొరతపై సుండిపెంట ఇన్‌చార్జ్ పోస్టుమాస్టర్ బెన్ని మధుకర్‌ను ప్రబాతవార్త వివరణ కోరగా నెలకొని ఉన్న సమస్యను తమపై జిల్లా ఉన్నాతాధికారులకు తెలియపరచి వీలైనంత త్వరలోనే ఏటియంలను ఖాతాదారులకు అందే విధంగా చేయడం జరుగుతుందని అనా ్నరు.

# వేసవిలో మంచినీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలి..

**కోసిగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో మంచినీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మంచినీటి పంపులను, సంపులను శుభ్రం చేయాలనిమండల సభ్యులు అధికారులను డిమాండ్ చేసారు.. బుధవారం కోసిగి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో మండల సభ్యులైన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో అప్పుడే మంచినీటి ఎద్దడి నెలకుందని అధికారులు స్పందించి తమ గ్రామాల్లో చేతిపంపులను, బావులతో పాటు,మంచినీటి పంపులను సరిచేయాల న్నారు.. పారిశుద్ధ్యం కూడా గ్రామాల్లో పేరుకుని పోయిందని వాటిని తొలిగించేందుకు అవసరమైన చెత్త బండ్లులేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే నిల్వ ఉండడంతో రాత్రిళ్లు దోమలు, విష పురుగులతో సహవాసం చేయాల్సి వస్తోందన్నారు..అనంతరం రక్షిత మంచినీటి




పథకం ఇంజనీరు తిమ్మరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని సందర్శించడం జరిగిందని, అయితే ఎక్కడైతే మంచినీరు ఎద్దడిగా ఉందో వెంటనేతనకు తెలపాలన్నారు.. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న చేతి పంపులు, సంపులు చెతిపోయి ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటేనే అధికారుల దృష్టికితీసుకెళ్లి పరిష్కారం చేసుకొనుటకు అవకాశం ఉందన్నారు.. అనంతరం వ్యవసాయాదికారి రాజు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో ప్రతి రైతు భూసారపరీక్షలను చేసుకునేలా గౌరవసభ్యులు గ్రామాల్లో రైతులకు సూచించాలనా న్నారు.. రాష్ట్ర ప్రభుత్వం నుండి సబ్సీడితో వచ్చిన రైతులకు అవసరమైన యంత్రపరికరాలను సబ్సీడితో ఇవ్వడం జరిగిందన్నారు..అలాగే ఏపివో ఖాలిక్ మాట్లాడుతూ ఉపాధిహామీ కింద ప్రతి గ్రామంలో పనులు కల్పించబడునని క్యూబిక్‌మీటర్‌పై వేతనాలను పెంచడం జరిగిందన్నారు.. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు..ఎండకాలం మొదలైందని, ప్రతిఒక్కరు ఎండలకు బయట తిరగరాదని, ఇంట్లో ప్రతి ఒక్కరు ఓఆర్ఎస్ ప్యాకెట ్లను ఉంచుకోవాలని మెడికల్ అధికారి డాక్టర్ మనోజ్ తెలియజేసారు..అనంతరం తమకు 18 నెలల నుండి గౌరవ వేతనాలు రాలేదని, వెంటనే వచ్చేలా చూడాలని ఎంపీటీసీలు అధికారులను కోరారు.. ఈ కార్యక్రమంలోఇంజనీర్లు మాలిక్, తిమ్మరాజు, రాజు, ఖాలిక్, ఎంఈవో–2 శోభారాణి, ఏపియం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## యాపారం..మొదలైంది..!

(మొదటి పేజీ తరువాయి ) :

**– ఆందోళన చేస్తాం..పిడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్ర**

ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యా ఏడాది ఆరంభమైన తర్వాత అడ్మిషన్లు చేపట్టాలి. కానీ 2025–26 విద్యా ఏడాదికి ఇప్పటి నుంచి అక్రమంగా అడ్మిషన్లు చేయడం రూల్స్‌కు విరుద్ధం. ముందస్తు అడ్మిషన్ల కోసం టీచర్లపై ఒత్తిడి తెస్తున్నారు. టార్గెట్లు పెట్టి వేధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న యాజమాన్యాలపై వెంటనే డీఈఓ చర్యలు తీసుకోవాలి. లేకుంటే ప్రత్యేక్ష ఆందోళనలు చేస్తాం.

**– నిద్రమత్తులో విద్యాశాఖ.. పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు**

2025–26 విద్యా ఏడాది ప్రారంభం కాకముందే కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు మాఫీయాను సాగిస్తున్నాయి. ముందుగానే అడ్మిషన్లు తేవాలంటూ టీచర్లను వేధిస్తున్నారు. అడ్మిషన్ల పేరుతో వేలధి రూపాయలు ఇప్పటి నుంచే ఫీజులు కట్టించుకుంటున్నారు. అదేవిధంగా బీఈడి, టిటిసీ విద్యా ఆర్హత లేని టీచర్ల ను గుర్తించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖాధికారి మౌనంగా ఉండటం దారుణం, వీటిపై జిల్లా కలెక్టర్ స్పందించాలి.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విజయకేతనం

**అవుకు, ఏప్రిల్23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో అవుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మొత్తం 77 మంది విద్యార్థులు ఉండగా అందులో 56మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలకు చెందిన ఏ.ఆనంద్ 547 మార్కులు, శివకార్తీక్ 512 మార్కులు, శ్యామ్‌కుమార్ ఆచారి 494మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఇది విద్యార్థులు సాధించిన గొప్ప విజయమని ప్రధానో పాధ్యాయులు వెంగప్ప తెలిపారు. అలాగే ప్రభుత్వ బాలికల పాఠశాలలో మొత్తం 60 మంది విద్యార్థినిలు ఉండగా ఇందులో 55 మంది విద్యార్థినిలు పాసై 81 ఉత్తీర్ణత సాధించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. విద్యార్థినిలు పి.శ్రావణి, వైష్ణవిలకు 569 మార్కులు, ఎస్.నిలోఫర్ 567మార్కులు, ఎస్.షాహిని 565 మార్కులు సాధించారు. అలాగే ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు పి.రాకేష్ 583 మార్కులతో అవుకు మండలంలో ఉన్న గవర్నమెంట్ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా మొదటి స్థానంలో నిలిచాడు. అదే విధంగా పి.జీవన్ 580 మార్కులు, పి.గౌతమ్ 575 మార్కులు, యు.సుప్రజ జ్యోస్న 570మార్కులు వీరితోపాటు ఈ పాఠశాల నందు 16 మంది విద్యా ర్థులకు 500కు పైగా మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో 79 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని హెడ్‌మాస్టర్ హేమిమా తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు

**– ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాష**

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాష హెచ్చరించారు. బుధవారం ఆలూరు పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లైసెన్సు లేకుండ వాహనాలు నడపరాదన్నారు. లారీ డ్రైవర్లు నిద్రమత్తులో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. నిద్రమత్తులో కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని మొహాన్ని నీటితో కడుక్కోవాలన్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలు తగ్గే అవకాశముందన్నారు. నెంబరుప్లేట్‌లేని ఐదువాహనాలకు జరిమానా విధించామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## నాటుసారా, మట్కా నిర్వహకులు అరెస్ట్: ఎస్ఐ

**కోసిగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

కోసిగిలోని ఆర్‌టిసి బస్టాండ్ వెనుక నాటుసారాను విక్రయిస్తూ మట్కాను నిర్వహిస్తున్న కురువ లింగారెడ్డి, మరో ఇద్దరు నిర్వహిస్తుండగా వారిపై దాడిచేసి చాకచక్యంగా పట్టుకున ్నట్లు ఎస్ఐ హనుమంతరెడ్డి బుధవారం విలేకర్ల్లకు తెలిపారు..గత కొంత కాలంగా ఆర్‌టిసి బస్టాండ్ వెనుక ప్రాంతంలోనాటుసారాను విక్రయిస్తుండడంతో పాటు మట్కాను నిర్వహిస్తున్నట్లు తమకు సమచారం వచ్చిందనా ్నరు.. ఈ మేరకు వారిపై తన సిబ్బందితో కలిసిదాడి చేయగా వారి నుండి 39 లీటర్ల నాటుసారా, రూ.3100లను, మూడు మట్కా చీటీలను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు..అరెస్ట్ చేసిన ఈ ముగ్గురిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.. మండలంలో ఎవరైన ఈలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని,ఎవరికైన ఈ విషయాలు తెలిస్తే వెంటనే తమకు తెలుపాలన్నారు..

## మండల టాపర్‌గా బోరెడ్డి ప్రవళ్లిక

**కొత్తపల్లె, ఏ ప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న శ్రీరాజరాజేశ్వరీ హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. బుధవారం వెలువడిన పది ఫలితాల్లో శ్రీరాజరాజేశ్వరీ హైస్కూల్ విద్యార్థులు బోరెడ్డి ప్రవళిక 582/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదేవిధంగా బోరెడ్డి దీపిక 574, నరాల ఉష్రశ్రీ 555 ఉత్తమ మార్కులు సాధించి మండల ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ పురుశోత్తమ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గుణంపల్లి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలకు శ్రీరాజరాజేశ్వరీ హైస్కూల్ నిదర్శనం అన్నారు. ముగ్గురు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలవడం చాలసంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు అధికమార్కులు సాధించి మండల టాపర్‌లుగా నిలవడం గర్వంగా ఉందన్నారు. టీచర్లు నాణ్యమైన విద్యాబోధన, తల్లిదండ్రుల ప్రోత్సహంతో ఈ ఫలితాలు సాధించామన్నారు.భవిష్యత్తులో కూడ ఇలాంటి ఫలితాలు పునరావృతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**గోకవరం హైస్కూల్ 100 శాతం ఉత్తీర్ణత:** మండల పరిదిలోని గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వెలువడిన పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి తెలిపారు. పి గాయత్రి 535 మార్కులకు పాఠశాల టాపర్‌గా నిలిచిందన్నారు.

## పదిలో మెరిసిన పేదింటి ఆణిముత్యాలు..

**– మండల టాపర్‌గా నిలిచిన బదినేహాల్ పాఠశాల విద్యార్థి మహమ్మద్‌యాసీన్**

**కౌతాళం, ఏప్రిల్23, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా పది ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కౌతాళం మండలంలో పేదింటి ఆణిముత్యాలు అత్యుత్తమ మార్కులతో మెరిశారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, వారి తల్లిదండ్రులు అభినందించారు. వివరాల్లోకి వెళితే.. కౌతాళం మండలంలోని కన్నడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఎం.మహమ్మద్‌యాసీన్ 566 మార్కులు సాధించి కౌతాళం మండల టాపర్‌గా నిలిచినట్లు హెచ్‌ఎం హరినాథరావు తెఇపారు. అలాగే కౌతాళం జిల్లా పరిషత్ హైస్కూల లో చదువుతున్న విద్యార్థి నేసె మణికంఠ 522 మార్కులు సాధించి మండల టాపర్ రేసులో నిలిచాడు. ఓ వైపు బేకరీలో పనిచేస్తూ మరోవైపు శ్రద్ధగా పాఠశాలకు వెళ్తూ కష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. కౌతాళం మండంలోని ఆయా జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి పది ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను మండల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. కౌతాళం జిల్లా పరిషత్ పాఠశాల నుంచి నేసె మణికంఠ 522 మార్కులు, హాల్వి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి వి.అంకిత 521 మార్కులు, బదినేహాల్ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఎం.మహమ్మద్‌యాసీన్ 566 మార్కులు, నదిచాగి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి పింజారి ఖాజాబీ 549 మార్కులు, ఎరిగేరి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి వి.వినోద్ 534 మార్కులు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు. చదువులో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలవైపు ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

## స్టేట్‌లో రెండవ ర్యాంకు సాధించి నంద్యాల సత్తాచాటిన శ్రీలక్ష్మిస్కూలు విద్యార్థి

**నంద్యాల, ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లాలో ప్రభుత్వం ప్రవేటు పాఠశాలు పోటా పోటీగా మార్కులు సాదించి తమ సత్తాను చాటగా నంద్యాల శ్రీలక్ష్మిస్కూలు విద్యార్థి ఇస్రత్ 599 మార్కులు సాదించి స్టేట్‌లో రెండవ ర్యాంకు సాదించి నంద్యాల జిల్లా సత్తాను చాటారు. 10వతరగతి పరీక్ష పలితాల్లో నంద్యాల 17 స్థానము సాదించింది.అందులో జిల్లాలో 81.85 శాతము మంది ఉత్తీర్ణత సాదించారు. మార్చిలో నిర్వహించిన పరీక్షలకు జిల్లా మొత్తం 24496 మంది పరీక్షలకు హాజరు కావడము జరిగింది.ఇందులో బాలురు 12702 మంది హాజరు కాగా 10097మంది ఉత్తీర్ణత సాదించారు అలాగే బాలికలు 11794మంది హాజరు కాగా 9954మంది ఉత్తీర్ణత సాదించారు. బాలికలు 1840మంది పరాజయం పాలు కాగా బాలురు 2605మంది పరాజయం పాలు అయ్యారు. అయితే శ్రీలక్ష్మి విద్యార్థి ఇస్రత్ 599 మార్కులు సాదించి నంద్యాల జిల్లా పరువును కాపాడటముతో నంద్యాల మరో మారు రాష్ట్ర స్థాయిలో సత్తాచాటినట్లు అయింది.

## మెరిసిన ఆణిముత్యాలు.. మురిసిన విద్యార్థులు

**ఆదోని ఏప్రిల్ 23 ప్రభాతవార్త** 202425 విద్యా సంవత్సరమునకు గాను పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య1,శ్రీచైతన్య2 పాఠశాలలలో మెరిసిన ఆణిముత్యాలుగా విద్యార్థులు మురిసిపోతున్నారు. బుధవారం వెలవడిన పదవ తరగతి ఫలితాలతో పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి మిఠాయిలు పంచుకుంటూ బాణసంచా పేలుస్తూ సంబరాలు అంబరాన్నంటాయి. ఎండి.సాయి నందిని అను విద్యార్థిని 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించింది. శృతి 594, తనీష్,నవ్యత 591, సాయి ప్రణవి 590 మార్కులు సాధించి విజయ డంకా మోగించారు. రెండు పాఠశాలలో కలిపి 590 మార్కులు సాధించిన విద్యార్థులు 5 మంది, 580 మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది, 575 మార్కులు సాధించిన విద్యార్థులు 14 మంది, 550 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులు 28 మంది, 500 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులు 52 మంది ఉన్నట్లు శ్రీ చైతన్య పాఠశాలల ప్రిన్సిపల్స్ గౌసియా ఖానమ్ హరికృష్ణ మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సహం కూడా అదే రీతిలో ప్రదర్శించారని ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో మార్కులు సాధించే విధంగా తమ ఛాయాచక్తులు వహించి కృషి చేస్తామని వర్ణించారు. కార్యక్రమంలో ఏవో అశోక్,అకాడమిక డీన్ అశోక్,మహబూబ్ వలి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఆదోని ఏప్రిల్ 23 ప్రభాతవార్త.** టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య. ఈ దాడిలో 26 మంది చనిపోవడం, 17 మంది గాయపడటం మనసును తీవ్రంగా కలిచి వేసింది. మృతుల కుటుంబాలకు ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నరు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నాను. ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా నిలబడాలి అని కోరుతున్నాము. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి, ఉగ్రవాదం పైన ఉక్కుపాదం మోపాలి అని అన్నారు



## కల్లుబావి సమస్యలపై సచివాలయం ముందు నిరసన

**ఆదోని ఏప్రిల్ 23 ప్రభాతవార్త** ఆదోని పట్టణం కలుబావిలో ఉన్న శ్మశాన వాటికకు ప్రహరీ గోడ ,రోడ్డు, నీటి సౌకర్యం, కల్పించి రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్ష ఉద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న వీరు మాట్లాడుతూ ఆదోని పట్టణ మున్సిపాలిటీ పరిధి కలుబావిలో ఉన్న శ్మశానం సుమారు పదివేల కుటుంబాలకు (కల్లుబావి,శంకర్ నగర్ ,భాస్కర్ రెడ్డి నగర్, వైఎస్ఆర్ నగర్, భీమ్ రెడ్డి నగర్) సంబంధించినది. ఈ స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళలో కుక్కలు, పందులు అక్కడే శవాలను బయటకు వెలకితీసి వాటి అవయవాలను ఇళ్ల మధ్యలోకి తీసుకురావడం జరుగుతుంది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రభయ ఆందోళనలకు గురి అవుతున్నారని వారు తెలిపారు. కావున స్మశాన వాటికకు ప్రహరీ గోడ, నీటి సౌకర్యం, రోడ్డు, రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా శంకర్ నగర్, ప్రకాష్ నగర్, కాలనీలలో స్త్రీలకు పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మించాలని, అలాగే శంకర్ నగర్ లో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ మరమత్తు పనులు చేపట్టి మహిళలకు ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మాలగేరి ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగనీటి సమస్యను పరిష్కారానికి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, స్మశాన వాటిక దగ్గర డెత్ ఎంట్రీ చేసే వ్యక్తిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ,స్థానిక నాయకులు నాగరాజు, వీరేష్, ఖాన్, మల్లయ్య, రాజు, అంజిని, రాముడు, మల్లికార్జున, పాల్గొన్నారు.

## పది పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలల హవా...

**– మండల టాపర్‌గా సాయి సూ ఫ్రర్తి**

**వెలుగోడు, ఏ ప్రిల్ 23, ప్రభాతవార్త:** బుధవారం వెలువడిన పది పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలల హవా కొనసాగింది. డిపాల్ పాఠశాలకు చెందిన సాయి స్ఫూర్తి 596 మార్కులు సాధించి మండల టాపర్ కాగ లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన శరణ్య 591 మార్కులతో సెకండ్ టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన నయశ్రీ 588 మార్కులు, గౌసియా 587 మార్కులు సాధించారు. వెలుగోడు మోడల్ స్కూల్ విద్యార్థి షేక్ సాధిక్ 582 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలవగా వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చాందిని 577 మార్కులతో టాపర్‌గా నిలవగా వెల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సునీత 523 మార్కులతో పాఠశాల టాపర్ కాగ, రెగడగూడూరు జిల్లా పరిషత్ పాఠశాల సమీర 556 మార్కులతో పాఠశాల టాపర్‌గా, కస్తూరిబా పాఠశాల విద్యార్థి లక్ష్మి 515 మార్కులతో టాపర్‌గా నిలిచింది. జిపిఎం పాఠశాల విద్యార్థి 571 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. వీరికి ఉపాధ్యాయులు, కరస్పాండెంట్‌లు అభినందనలు తెలిపారు.

## పదవతరగతి పరీక్షలలో గోనెగండ్ల విద్యార్థులు ప్రతిభ

**గోనెగండ్ల,ఏప్రిల్,23,ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్షలలో గోనెగండ్ల మండలంకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.562 మంది విద్యార్థులకు గాను 283 మంది విద్యార్థులు ఉత్తీర్ణీత సాధించారు.పరీక్షకు 246 మంది బాలుదు హాజరు కాగా 112 మంది విద్యార్థులు 112 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యరు.అలాగే బాలికలలో 316 మందికి గాను 171 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు.55.77 శాతం సాధించారు.ఇక గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో 94 మంది విద్యార్థులకు గాను 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.కులుమాల గ్రామని చెందిన ప్రగతి 573 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం నిలిచారు.అలాగే కేజీబీవీ పాఠశాలలో స్నేహ అనే విద్యార్థిని 568 మార్కులు సాధించి రెండవస్థానంలో నిలిచి ఒది.నందిని 563 మార్కులు సాధించి తృతయ స్థానంలో నిలిచారు.అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది మండలంలో ఉత్తీర్ణశాతం తగ్గింది.పెద్దనేలటూరు గ్రామంలో 56 మంది విద్యార్థులకు గాను కేవలం 15 మంది విద్యార్థులు మాత్రమే పాస్ అయ్యారు.

## సప్తగిరిని సప్తపదులు దాటించిన విద్యార్థులు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 23,ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష పలితాలు బుధ వారము విడుదల కావడము జరిగింది అందులో కోవెల కుంట్ల పట్టణంలోని సప్తగరి పాటశాల్లో 100శాతము ఉత్తీర్ణత సాదించి పాటశాల పేరును సప్త పదులు దాటించారు. పాఠశాలలో 38మంది విద్యార్థులు విజయ దంఖా మ్రోగించి పాటశాల పేరును నలుమూల వ్యాపింప చేశారు.సోనాలి అనే విద్యార్థిని 600లకు గాను 582 మార్కులు సాదించారుఅలాగే ఫర్వీన్‌కు 600లకు 578 మార్కుల రావడముజరిగిందని చెప్పారు. అలాగే పాటవాల్లో 500 పైగా మారు ్కలు సాదించిన వారు 18మంది 550 మార్కులకు పైగా సాదించిన వారు 7మంది ఉన్నారని చెప్పారు.

## పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ రాజరాజేశ్వరి హైస్కూల్ విద్యార్థులు

– మొదటి, రెండు, మూడో స్థానంలో మండల టాపర్లు రాజరాజేశ్వరి పాఠశాల విద్యార్థులే

గడివేముల, ఏప్రిల్23, ప్రభాతవార్త; రాష్ట్రవ్యాప్తంగా పది పరీక్షా ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ఈ పది పరీక్షా ఫలితాల్లో మండలకేంద్రమైన గడివేములలోని రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థి స్వామినాథ్ 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన శ్రీభారతి 577 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలవగా, అదే పాఠశాలలో త్రివేణి 573 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. మండలస్థాయిలో మంచి మార్కులతో వరుసగా మూడు స్థానాలు పదో తరగతి పరీక్షల్లో ఫలితాలు సాధించడంతో పాఠశాల పేరు మరోసారి మండల టాపర్‌గా నిలిచింది. ఇంతటి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వరరావు, హెచ్‌ఎం రాఘవేంద్రరావులతో పాటు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకతంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి సబ్జెక్టులో విద్యార్థులు పట్టు సాధించేలా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి మండలస్థాయిలో టాపర్‌లుగా నిలవడం సంతోషంగా ఉందని చెప్పారు. మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులను వారు అభినందించారు.

## 595 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకులో గౌతమ్ హైస్కూలు విద్యార్థిని

**ఆత్మకూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త:** పది ఫలితాలలో గౌతమ్ హైస్కూలు విద్యార్థిని 595 మార్కులు సాధించి తాలూక మొదటి స్థానంలో నిలవడమే గాక రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచిందని పాఠశాల కరసా ్పండెంట్ గోపిశెట్టి వసుంధర, డైరెక్టర్ గోపిశెట్టి సాయి ప్రణీత్‌లు తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పది ఫలితాలలో తనుశ్రీ 595, అలిన ఆకాంక్ష 579, సి.కీర్తి 573, జప్పా 573, 550 మార్కులకు పైగా 18మంది విద్యార్థులు సాధించగా 500మార్కులకు పైగా 47మంది విద్యార్థులు సాధించారు. ఈ కృషికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, అద్యాపక బృందంను ప్రశంసించారు. పట్టణంలో బాణసంచా పేలి ్చ సంబరాలు నిర్వహించారు.

## ప్రగతి ప్రగతి పథములోకి తీసుకెళ్లిన విద్యార్థినీలు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 23,ప్రభాతవార్త**



పదవతరగతి పరీక్షలో ప్రగతి పబ్లిక్ పాఠశాలవిద్యార్థులు ప్రతిభ కనిబరిచి ప్రగతి పబ్లిక్ పాఠశాలను ప్రగతి పథములోకి తీసుకుని వెల్లారు. మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షకు 38 మంది హాజరు కావడము జరిగిందని కరస్పాడెంట్ యస్.ఎ గఫూర్ చెప్పారు. అందులో సుబ ్రఅచ్చియా అనే విద్యార్థి 600లకు 571 మార్కుల సాదించారని చెప్పారు. అలాగే కతీజాబీ 600కు 567 మార్కులు సాదించరని చెప్పారు. అలాగే పాఠశాల్లో 550మార్కులకుపైగా వచ్చినవారు 10మంది కాగా 500లకు పైగా మార్కులు వచ్చిన వారు 18 మంది ఉన్నారని చెప్పారు. ఈ ఏడాది 38మందిగాను 38మంది ఉత్తీర్ణత సాదించి పాఠశాల ప్రగతి పథంలోకి తీసుకుని వెల్లారని చెప్పారు.

## మెరిసిన రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థులు

**– ఉత్తమప్రతిభ కనబరిచారన్న ప్రిన్సిపల్ సంగెపునాగేశ్వరరావు**

**రుద్రవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండల ఆదర్శపాఠశాల నందు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు బుధవారం తెలిపారు. పాఠశాల నందు బి.సాయితేజయాదవ్ 570/600 మార్కులతో మొదటిస్థానం సాధించారన్నారు. లలితప్రియ 567/600 సాధించి రెండవస్థానంలో నిలిచారన్నారు. బి.రజనీ 550/600 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారన్నారు. 22మందికి పైగా విద్యార్థినీలు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. మొత్తం 82మంది పరీక్ష రాయగా ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత కాలేకపోయార న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులను అభినందించారు.

## పది ఫలితాల్లో మెరిసిన ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థిని

**– హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు**

**దేవనకొండ, ఏప్రిల్23, ప్రభాతవార్త;** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలకేంద్రమైన దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థిని బండారి అఖీల 556 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థిని బండారి అఖీలను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు తిమ్మారెడ్డి, విజయనిర్మలు పది ఫలితాల్లో జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలను వెల్లడించారు. దేవనకొండ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి విద్యార్థి ప్రేమ్‌కుమార్ 541 మార్లుకు, తెర్నెకల్ జిల్లా పరిషత్ నుంచి సాగర్ 528 మార్కులు, పి.కోటకొండ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి శశికళ 455 మార్కులు, కప్పట్రాళ్ల పాఠశాల నుంచి బి.శైలజ 536 మార్కులు, కుంకనూరు పాఠశాల నుంచి శిరీష 458 మార్కులు, కె.వెంకటాపురం పాఠశాల నుంచి వెంకటేశ్వరరెడ్డి 451 మార్కులు, గుండ్లకొండ పాఠశాల నుంచి తేజేష్‌కుమార్ 534 మార్కులు, కరివేముల పాఠశాల నుంచి మాధురి 451 మార్కులు, దేవనకొండ కేజీబీవీ పాఠశాల నుంచి మాదేవి 525 మార్కులు, దేవనకొండ ఎఫ్ఐ హైస్కూల్ నుంచి అఖీల 556 మార్కులు, రెయిన్‌బో పాఠశాల నుంచి వర్షిత్ 490 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పది పరీక్షల్లో గూడూరు మోడల్ పాఠశాల టాపర్లు

**గూడూరు,ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** గూడూరు మండలం జులకల్ గ్రామంలోని ఎ.పి మోడల్ పాఠశాలల్లో పది పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. పాఠశాలల్లో జయలక్ష్మీ అనే విద్యార్థి 575 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దిల్షాద్ తెలిపారు. అలాగే ఉషారాణి 570,గుణదీప్ 551 మార్కులు సాధించారన్నారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు.

## కస్తూరిబాలో వందశాతం ఉత్తీర్ణత

**రుద్రవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

రుద్రవర కస్తూర్బా పాఠశాలలో మొత్తం 38మంది విద్యార్థినిలుండగా 38మంది ఉతీ ర్ణులై వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ధరణికి 575, సి.హరిప్రియ 563, సి.భావన వరుసగా ఒకటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను తనతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారని తెలిపారు.

## నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

**– పర్యాటకుల పై ఉగ్రదాడి అమానుషం – హిందు పరిరక్షణ వేదిక**

**బేతంచెర్ల, ఏప్రిల్23, ప్రభాతవార్త:** జమ్ముకశ్మీర్‌లో పర్యాటకుల పై ఉగ్రదాడి జరపడం హేయమైన చర్యని హిందు పరిరక్షణ వేదిక సభ్యులు గౌరు ఉసేన్‌రెడ్డి, మధుమోహన్‌రెడ్డి, రామ్మూర్తిలు అన్నారు. బుధవారం వాఊ స్థానిక వికాస్ నిలయంలో విలేకరులతో మాట్లాడుతూ జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులను విచక్షణరహితంగా కాల్చి హత్యచేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల హత్యకాండను నిరసిస్తూ గురువారం చేపట్టే నిరసన ర్యాలీకి హిందు ధార్మిక సంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. వారితోపాటు ధార్మిక సంఘాలు, బీజేపీ ప్రతినిధులు గుండం అశ్వర్థనారాయణ, నాగరాజు, రామోదర్‌రెడ్డి, కందగడ్డల రామ్మూర్తి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## క్రిష్ణగిరిలో పదవ తరగతిలో 69శాతం ఉత్తీర్ణత

**క్రిష్ణగిరి,ఏప్రిల్23,ప్రభాతవార్త**

క్రిష్ణగిరి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు 69.34శాతం ఉత్తీర్ణత సాదించారు 571 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 389 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించా రు.181 మంది బాలురు,208 బాలికలు ఉత్తీర్ణత సాదించారు.కంభాలపాడు గురుకుల పాఠశాల నుంచి వైష్ణవి 575 మార్కులు సాదించి మండల టాపర్‌గా నిలిచింది.రెండవ స్థానంలో ఎరుకలచెర్వు జిల్లా పరిషత్ పాఠశాల నుంచి 571 సాదించి సాయి కీర్తన నిలి చారు.మూడవస్థానంలో కంభాలపాడు జిల్లాపరిషత్ పాఠశాలలో 568 మార్కులు సాదించి యువరాజు నిలిచారు.కస్తూరిభా పాఠశాల నందు 34 మంది విద్యార్థినీలు పరీక్షలు వ్రాయగా 34 మంది ఉత్తీర్ణత సాదించి మండలంలోనే వందశాతం ఉత్తీర్ణత సాదించిన పాఠశాలగా నిలిచిందన్నారు.ఉత్తీర్ణులైన వారికి ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## పది పరీక్షల్లో మార్తోమా విద్యార్థుల ప్రతిభ

**మంత్రాలయం,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న మార్తోమా ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచారు. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు 100కు 99 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకువచ్చారు.ఈ పరీక్షల్లో 13 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 12మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ఈ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడం ఇదే మొదటిసారి.పదవ తరగతి మొదటిబ్యాచ్ విద్యార్థులు కూడా వీరేకావడం విశేషం.ఇందులో 600 మార్కులకు గాను 581 మార్కులతో ఎంపి సురేష్ మొదటిస్థానం,579 మార్కులతో మేఘన,533 మార్కులతో శాబుతనాజ్‌లు ఉత్తీర్ణత సాధించారు.ఈ పరీక్షల్లో ఉతీ ్ర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జాన్‌కె జాకబ్,ఎవాంజిలిస్ట్ ఆనందు,హెచ్‌ఎం రూహిణి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరం



**ఆత్మకూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త:** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి డి.స్వప్న ప్రియదర్శినిలు అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహలు చేయడం, ప్రోత్సహించిన చట్టరిత్యా నేరం అని, బాల్య వివాహల నిషేద చట్టం 2006 ప్రకారం, రూల్స్ 2023 ప్రకారం శిక్షార్హులని తెలిపారు. ఆడప్లిలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అంతలోపు పెళ్లి చేస్తే దాని బాల్య వివాహాముగా పరిగనించబడుతుందన్నారు. నిరక్షరాసులైన మహిళలకు, 8 నుండి 10వతరగతి మద్య చదువు అపేసిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. వేసవి కాలంలో బాల్య వివాహలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని జరగకుండా చూడాల్సిన బాద్యత మహిళ పోలీసు, మెప్మా ఆర్ ్పి, విఆర్వో, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, స్కూలు టీచర్లపై ఉందని అందరు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంరక్షణ అధికారి శ్రీనివాస్, మహిళ పోలీసులు, విఆర్వో, మెప్మా ఆర్ ్పి, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన

**ఆత్మకూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త:** మండలంలోని బాపనంతపురం గ్రామంలో బుధవారం డిడబ్ల్యుఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట సుబ్బయ్య జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో మాట్లడడం జరిగింది. పశువుల నీటి తొట్టిని పరిశీలించి వేసవికాలంలో పశువులకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈయన వెంటా ఏపిఓ నాగార్జున, పీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 97.33శాతం ఉత్తీర్ణత

**: గురుకులంలో 548 మార్కులు సాధించి టాఫర్గా నిలిచిన మద్దూరు నిర్మల**

**పగిద్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

2024-25 విద్యాసంవత్సరానికి నిర్వహించిన 10వతరగతి పరీక్షల్లో నంద్యాల జిల్లా పగిద్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 97.33 శాతం బాలకలు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ బుధ వారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ 75 మంది బాలికలు పరీక్షలు రాయగా 73 మంది బాలికలు ఉత్తీర్ణులుఅయ్యారు. మద్దూరు నిర్మల 548 మార్కులు సాధించి పాఠశాల టాఫర్గా నిలిచారని, బి.విజయమణి 547మార్కులు సాధించి ద్వితీయస్థానం, బండారు లావణ్య 533 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

**మండల టాఫర్గా నిలిచిన నెహ్రూనగర్ విద్యార్థి ఇ.చెన్నకేశవ గౌడు :** పగిద్యాల మండల పరిధిలోని నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో 54 మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా 50 మంది ఉత్తీర్ణులయ్యారు. 93శాతం ఉత్తీర్ణత శాతం సాధించారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్ తెలిపారు. మండల టాఫర్గా నిలిచిన ఇ.చెన్నకేశవ గౌడు 600 మార్కులకు గాను 570 మార్కులు సాధిచి మండల టాఫర్గా నిలిచారు. పాఠశాలలో కూడా అత్యధికమార్కులు ఇ.చెన్నకేశవ గౌడు సాధించి ప్రథముడుగా నిలిచారు. మైత్రి 600మార్కులకు గాను 523 మార్కులు సాధించి పాఠశాలలో ద్వితీయ స్థానంలో నిలిచారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శేఖర్ తెలిపారు. స్వేత 600 మార్కులకు గాను 495 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శేఖర్ తెలిపారు. ఎపి పగిద్యాల మోడల్స్కూల్లో 85 మంది విద్యార్థులు పరీక్షలకు హజరు కాగా 76 మంది ఉత్తీర్ణులయ్యారు. 89.44 శాతం ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు తెలిపారు. వై.మోహనసుధ 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి మండలస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఆదేవిధంగా శవచరణ్ 600 మార్కులకు గాను 562 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారనీ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవడం విశేషం, పగిద్యాల కస్తూర్భాపాఠశాలలో 38మంది బాలికలు పరీక్షలకు హజరుకాగా 35మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో 92 శాతం ఉత్తీర్ణతసాధించారనీ ప్రిన్సిపాల్ ఉష తెలిపారు. కె.సుగంధ 600మారు ్కలకు గాను 513 మార్కులు సాధించి పాఠశాల టాఫర్గా నిలిచారు. పల్లవి 600మార్కులకు గాను 510 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. రూపశ్రీ 600మార్కులకు గాను 498 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారనీ ప్రిన్సిసాల్ ఉష తెలిపారు. ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో 39మంది పరీక్షలకుహజారు కాగా 37 ఉత్తీర్ణులయ్యారు. దీంతో 95 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌశల్యబాయి తెలిపారు. బేస్త ఇంద్రాణి 600మార్కులకుగాను 508 మార్కులు సాధించి పాఠశాల టాఫర్గా నిలిచారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌశల్యాబాయి తెలపారు. రేవతి 600మార్కులకు గాను 507 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా చరణ్ 600 మార్కులకు గాను 499 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌశల్యబాయి తెలిపారు. ప్రాతకోట జెడ్పీపాఠశాలలో 86 మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా 58మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దీంతో 65 శాతం ఉత్తీర్ణతసాధించారనీ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సువర్ణమ్మ తెలిపారు. జగదీష్ 600మార్కులకు గాను 496 మార్కులు సాధించి పాఠశాల టాఫర్గా నిలిచాంరు. ఎస్.కె.హస్మా 600 మార్కులకుగాను 487 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఉపేంద్రనాయుడు 600మార్కులకు గాను 487 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణమ్మ తెలిపారు. పగిద్యాల జెడ్పీపాఠశాలలో 36 మంది విద్యార్థులు పరీక్షలకుహజరు కాగా 13 మంది ఉత్తీర్ణుల య్యారు. దీంతో 36శాతం ఉత్తీర్ణత సాధించారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు తెలిపారు. ప్రశాంతకుమార్ 600 మార్కులకు గాను 477 మార్కులు సాధించి పాఠశాల టాఫర్గా నిలిచారనీ, చైతన్య 600 మార్కులకు గాను 400 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. కౌశల్య 600 మార్కులకు గాను 395మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు తెలిపారు. మండల స్థాయిలో అత్యధికమార్కులు సాధించి మండల టాపర్గా నిలిచిన విద్యార్థిని, మంచి మార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అభినందించారు.

## మరో మారు చిగురించిన చిదానంద

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 23,ప్రభాతవార్త**




పదవ తరగతి పరీక్షలు పలితాలు రాష్ట్ర వ్యాప్తంగా బుధవారము విడుదల చేయడము అందులో పలితాల్లో మరో మారు చిదానంద స్కూలు విద్యార్థులు సత్తా చాలి చిదానందను చిగురింప చేశారు. పాఠశాల్లో మొత్తం 33 మంది విద్యార్థినీ విద్యార్థులు మార్చిలో నిర్వహించిన పరీక్షలకు హజరు కావడము జరిగింది. ఇందులో పలితాలను రాష్ట్ర ప్రభుత్వం బుదవారము ఉదయం 10గంటలకు విడుదల చేయగా ఇందులో చిదానంద స్కూల్లో 100శాతము ఉత్తీర్ణత సాదించారు 33 మందికి 33 మంది విజయం సాదించి చిదానందను మరో మారు చిగురింప చేశారు ఇందులో పి.రాదిక కు 600లకు గాను 566 మార్కులు రావడము జరిగింది అలాగే జన్సికాకు 600కు 559 మార్కులు రావడముజరిగింది, మరో బాలిక అంజలికి 600లకు 559మార్కులు సాదించి చిదానంద స్కూలు ఖ్యాతిని నలుమూల వ్యాపింప చేశారు అలాగే 550 మార్కు సాదించిన వారు 5 మంది ఉన్నారని పాఠశాల కరస్పడెంట్ గురుస్వామి చెప్పారు.

## పది ఫలితాల్లో మండల టాపర్గా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి పి మల్లన్న

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్గా మోడల్ స్కూల్ విద్యార్థి పి మల్లన్న 593/600 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. ద్వితీయస్థానంలో మోడల్ స్కూల్ విద్యార్థిని యశ్వశ్విని 591/600 తృతీయస్థానంలో జి. హైమావతి 589/600 మార్కులు సాధించారు. పాములపాడు మండలంలో 9 పాఠశాలలకు గాను 413 మంది విద్యారు ్థలు పరీక్షలు రాయగా 363 మంది ఉత్తీర్ణులు అయినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. మోడల్ స్కూల్, వివేకానంద స్కూల్స్ వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాములపాడు జడ్పీహైస్కూల్ నందు 99 మందికి గాను 77 మంది, వనాల జడ్పీహెచ్ స్కూల్లో 23 మందికి 21 మంది, వేపెంటలో 51 మందికి 45 మంది, లింగాల 23 మందికి విద్యార్థులకు గాను 17 మంది, తుమ్మలూరు జడ్పీహెచ్లో 36 మంది విద్యార్థులకు గాను 28 మంది, కెజిబివిలో 36కు 31 మంది, సీ శారదా విద్యానికేతన్ 42 మందికి 41 మంది ఉత్తీర్ణులు అయినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. మండల టాపర్గా నిలిచిన మల్లన్న ఎంఈఓ బాలాజీ నాయక్, మోడల్స్కూల్ ప్రిన్సిపాల్ నాగరవీంద్రుడు ఉపాధ్యాయులు అభినందించారు. ఎర్రగుడూరు గ్రామానికి చెందిన రైతు సాయిలు కుమారుడు మల్లన్న రైతు కుటుంబంలో జన్మించి అన్నిపనుల చేసుకుంటూ తన తండ్రికి పొలం పనుల్లో కూడ సాయపడుతూ కష్టపడి మంచి మార్కులు సాదించడం పట్ల ఎ ర్రగుడూరు గ్రామస్థులు విద్యార్థిని అభినందించారు.

## పదోతరగతి ఫలితాల్లో బాలికలదే పై చేయి

**- వెల్దుర్తి మండలంలో 61.96 శాతం పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత...**

**వెల్దుర్తి,ఏప్రిల్23,ప్రభాతవార్త**

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో వెల్దుర్తి మండలానికి సంబధించి ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో బాలురు,బాలికలు 61.96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ-1 ఇందిర తెలిపారు.పదోతరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ మండల టాపర్గా ఎంజెపిఎపిబిసిడబ్ల్యూఆర్ఎస్(గర్ల్స్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థినీ గంగసాని హసిని(592/600) మండల టాపర్గా నిలిచిందన్నారు.అదే పాఠశాలలో తనగల కేశమ్మ(590/600),మేకల ఆశ్రిత వర్షిణి(590/600)మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు.వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలోకె.కనిష్ (584/600),టి.సౌమ ్య,సి.మేఘన(576/600),ఏపిఎస్ఆర్డబ్ల్యూయస్లో బి.దివ్య584,ఎం.పవిత్ర552,ఎం.సుజాతబాయి552మార్కులు సాధించారన్నారు.జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో26.19శాతం ఉత్తీర్ణత సాధించారు.వీరిలో ఎం.యశ్వంత్(ఎస్సి బాలుర వసతి గృహ విద్యార్థి) 459మార్కులతో పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచాడు, పి.ఉదయ్కుమార్454,ఎస్.ఈర్ఫాన్454మార్కులు సాధించారు.ఎస్సి బాలురవసతిగృహంలో20 మందిలో 12 మంది పాసయ్యారు.పట్టణ సమీపంలోని కెజిబివిలో ఎం.జయలక్ష్మి 525, పి.అమల523,జె.మానస523మార్కులు సాధించారు.శ్రీ సత్యసాయి ఇ.ఎం.స్కూల్లో ఏ.అభిషేక్555,ఎస్.అబ్దుల్కలాం497,వై.మహేష్తేజ497మార్కులు సాధించారు.ఇక శ్రీవిద్యానికేతన్ హైస్కూల్లో హెచ్.బి.ప్రణతి553,వి.భరత్శంకర్544,ఎస్.తస్లీం544 మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్లు,హెచ్ఎంలు విద్యార్థినీలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ షాకీరబేగం.బాలికల హైస్కూల్ హెచ్ఎం చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

**- బిసి బాలికల హాస్టల్లో 95 మందికి 92 మంది పాసయ్యారు...**

బిసి బాలికల వసతిగృహ విద్యార్థినీలు 95 మంది పరీక్షలు వ్రాయగా 92 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు వసతిగృహ వార్డెన్ శైలజ తెలిపారు.దాదాపు96.84 శాతం మంది విదా ్యర్థినీలు ఉత్తీ ్ర్ణత సాధించారన్నారు.టి.సౌమ్య576,పి.చాంద్బీ555,కె.నాగలక్ష్మీ541మార్కులు సాధించినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా హెల్పింగ్హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడు, ట్యూటర్ గఫూర్,విద్యార్థినీల తల్లితండ్రులతో కలిసి వార్డెన్ శైలజను అభినందించారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తాచాటిన మోడల్ స్కూల్, కెజిబివి విద్యార్థులు..!

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త**

2024-25విద్యాసంవత్సరానికి గాను బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఉన్న మోడల్ స్కూల్,కెజిబివి విద్యార్థులు సత్తాచాటారు. మిగతా జిల్లా పరిషత్ పాఠశాలల్లో 50శాతంలోపే విద్యార్థిని,విద్యార్థులు పాస్ కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ పాఠశాల నందు 84మంది విదార్థులు పరీక్షలు రాయగా 74మంది పాసవడంతో 88శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే కెజిబివి పాఠశాలలో 41మంది విద్యార్థినీలు పరీక్షలు రాయగా 38మంది పాసై 93శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే పెద్దకడుబూరు జిల్లా పరిషత్ పాఠశాల 44శాతం,హెచ్ మురవని జిల్లా పరిషత్ పాఠశాలలో 44శాతం,గవిగట్టు జిల్లా పరిషత్ పాఠశాలలో 33శాతం,చిన్నతుంబళం జిల్లా పరిషత్ పాఠశాలలో కేవలం 17శాతం,కంబలదిన్నె జిల్లా పరిషత్ పాఠశాలలో 47శాతం,కల్లుకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో 46శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షల్లో పాసైన విద్యార్థులకు మండల విద్యాధికారులు సువర్ణల సునియం,రామ్మూర్తిలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 500లకు పైగా మార్కులు తెచ్చుకోవడం పట్ల ఆయా గ్రామాల పిల్లల తల్లిదండ్రులు,గ్రామ పెద్ద హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకుని సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## బిసి విధ్యార్ధులు అత్యదిక మార్కులతో ఉత్తిర్ణత

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల 23,ప్రభాతవార్త**

మహాత్మజ్యోతిభాపూలే ఏపి బి.సి.డబ్ల్యూ రెసిడేన్సియల్ స్కూలు బా ్వయ్స్ శ్రీశైలం సుండిపెంటలో పదవ తరగతిలో విధ్యానభ్యసిచింన విద్యార్దులు అత్యదిక మార్కులతో ఉత్తిర్ణత సాదించడం జరిగిందని అ పాఠశాల ప్రధానాచార్యలు బి.జవహర బుదువారంనాడు తెలిపారు.స్కూల్లో మొత్తం 164 మంది పరిక్షలకు హజరుకాగా వారిలో 164మంది ఉత్తిర్ణత సాదించడం జరిగిందని చెప్పారు.వీరిలో రంజాన్ అనే విద్యార్ది 592 అత్యదిక మార్కులను సాదించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఎ.సాయికృష్ణ 588 మార్కులు,కె.విష్ణు 585 మార్కులు,పి.దస్తగిరి 584 మార్కులు,కె.హరికృష్ణ 584 మార్కులు,జి.విజయ్ 580 మార్కులు,బి.నరసింహ 579 మార్కులు,యం.నందకిషోర్ 579 మార్కులు,యం.రాఘవ 579 మార్కులు,జి.సుమన్ 577 మార్కులు,కె.గజేంద్ర 575 మార్కులు,యు.కార్తిక్ 574 మార్కులు,జి.వినోద్కుమార్ 573 మార్కులు సాదించడం జరిగిందని వివరించారు.ఈ సందర ్భంగా స్కూలు విద్యార్దులందరు మంచి పలితాలను సాదించడంతో ఉపాధ్యాయులను,విద్యార్దులను ప్రిన్సిపాల్ అబినందించడం జరిగింది.అదే విధంగా పాఠశాల అవరణంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, సిబ్బంది సంయుక్తంగా సంబరాలు చేసుకోని మిఠాయిలు పంచుకున్నారు.ఈక్రమంలోనే ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విధ్యార్దులకు విధ్యా బోదనలో ఉపాధ్యా యుల పాత్ర చాల కీలకమైనదైని నాణ్యమైన విద్యను బోదించడంతోనే స్కూలు విధ్యార్దులందరు మంచి పలితాలను అందించగలిగారని వ్యాక్యనించారు. విద్యార్ధు లకు మంచి క్రమశిక్షణ,ఆరోగ్యరిత్యా వ్యాయం,అట, పాటలు, మానసిక వికాసం, తదితర వంటివాటిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచి వారిని బావిబారత పౌరులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని తెలిపారు.అందరి సమిష్టి కృషితో మంచి పలితాలను చూడగలిగామని చెప్పారు.

**CHANGE OF NAME**

I Army No 15738426K Rank Hav Name **PRAKASH TAMANG** Age 30 Yrs S/o Surya Bahadur Tamang r/o Vill - PO - Borgolai Teh - Margherita Distt - Tinsukia State - Assam Pin - 786181 Do hereby inform that name of Father is wrongly mentioned as **SURJYA BAHADUR TAMANG** in my service record. His correct name is **SURYA BAHADUR TAMANG** as per Affidavit date: 13.03.2025 All concerned please note.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING**

E-Tenders are invited **"FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR FIXING RATE CONTRACT FOR CUSTOM PROCESSING, PACKING OF VARIOUS TYPES OF SEEDS PRODUCED DURING RABI 2024-25.** The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of tender is **07.05.2025 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.

**No. Engg 2(01)/Rabi-2024-25 /NSC: HYD/25-26**
**DATED: 23.04.2025**

**(GAJANAND SINGH)**
**REGIONAL MANAGER**

## ఆనందరాజుకు ఆర్ధికసాయం

**నందవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని టి సోమలగుదూరు గ్రామానికి చెందినటువంటి ఆనందరాజు ఎమ్మిగనూరు అడ్వకేట్ బార్ అసోసియేషన్లో విధులు నిర్వహిస్తు మంగళవారం హైదరాబాద్లో చికిత్సపొందుతూ కోలుకోలేక మృతిచెందారు. విషయం తెలుగుసుకున్న ఎమ్మిగనూరు శాసన సభ్యులు బివి జయనాగేశ్వర్రెడ్డి అదేశాల మేరకు వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీదర్స్వామి అధ్యక్షతన మృతుని కుటుంబానికి రూ.30 వేలు ఆర్థికసాయం అందించారు. ఆనందరాజు కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ తరుపున కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కడియాల పెద్దయ్య, మునిస్వామి, సి చంద్రశేఖర్, ఎస్ మహబూబ్ బాషా, తిమ్మప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షల్లో ప్రతిభను సాధించిన అణిముత్యాలు

**నందవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 165 విద్యార్థులకు 79 మంది జి మహేష్ కుమార్ 565 మార్కులు, నాగలదిన్నె జిల్లా పరిషత్ పాఠశాలలో 141 మందికి 55 మంది మేకల చరిత 555 మార్కులు, కనకవీడు జిల్లా పరిషత్ నుండి 50-17 మంది షేక్షావలి 529 మార్కులు, ముగతి జిల్లా పరిషత్ నుండి 42-10 మంది ఇబ్రహీం పురం జిల్లా పరిషత్ నుండి 42-16 మంది, కళ్యాణి 513 మార్కులు, నందవరం కేజీబివి నుండి 35-30 మంది అమృత 530 మార్కులు, ముగతి మోడల్ స్కూల్ నుండి 82-58 మంది శ్రావణ్ ఆచారి 578 మార్కులతో విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు. 2024-25 విద్యాసంవత ్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనకవీడు గ్రామం నందవరం మండలంలో చదువుతున్న విద్యార్థులు ఎంతమందికి 500కు పైగా మార్కులు సాధిస్తే సాధించిన ప్రతిఒక్కరికి రూ.2000 వేలు నగదు ఇస్తానని ఆ పాఠశాలలో పనిచేసే గణిత ఉపాధ్యాయుడు నాగేంద్రకుమార్ తెలిపారు.ఈ రోజు ప్రకటించిన ఫలితాల్లో షేక్షావలి, రాణి ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేల నగదుతో పాటు శాలువతో సన్మానించి విద్యార్థులకు 500 మార్కులు సాధిస్తే వారిరందరికి 2 వేలు నగదు అందజేస్తామని గణిత ఉపాధ్యాయుడు నాగేంద్రకుమార్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ, ఉపాధ్యాయులు జ్ఞానప్రకాష్, శివశంకర్, వీరన్న గౌడ్, నాగరాజు, మీనాక్షి, విజయ్, రాము, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన సిరాక్ పాఠశాల విద్యార్థులు

**కర్నూలు విద్య, ఏ ప్రిల్ 23, ప్రభాతవార్త:** స్థానిక పాతబస్తీ నగరంలో సిరాక్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పదవతరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు కనీఫా ఫాతిమా 594మార్కుల, సాత్విక్ గౌడ్ 591, మహమ్మద్ ఫహాద్ 587, అలియా జైమా 585 నస్రీన్ 585 మార్కులు సాధించి వరుస విజేతలుగా నిలిచారు. 590కి పైగా ఇద్దరు, 585 పైన ముగ్గురు, 550కి పైగా 19మంది, 500కు పైగా 36 మంది విద్యార్థులు మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. బానసంచా కాల్చిమితాయిలు తినిపించి హార్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘనసన్మానం చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ మునెప్పుడు లేనివిధంగా పది ఫలితాల్లో మా విద్యార్థులు విజయభేరీ మోగించారు. ఒకప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తయారుచేసినటువంటి ఉపాధ్యాయులను అభినందించారు. ఇందుకు కృషిచేసిన సిరాక్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వజీరా ఖాతున్, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మేరి స్వప్న, సంగీత మాస్టర్ రమేష్ బాబు తదితరులు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రియాజ్, నవీన్, ఉమామహేశ్వరీ, ఇమ్రానబేగం, నజిమా, సరితా రమాదేవి, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లసాహిత్తి రంగానికి సేక్స్పియర్ చేసిన సేవలు మరువలేం

**కర్నూలు విద్య, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఆంగ్లసాహిత్తి రంగానికి సేక్స్పియర్ చేసిన సేవలు మరువలేనివని ఉస్మానియా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ సమివుద్దిన్, ముజామిల్ అన్నారు. బుధవారం క్లస్టర్ యూనివర్సిటిలో కెవిఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఆంగ్లభాషా దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ సమివుద్దిన్ ముజామిల్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేక్స్పియర్ అంటేనే ఆంగ్లభాష గుర్తుకువస్తుందని ఆయన అనాడు ఆంగ్లం రచించిన కథనాలు ఎన్నో ఉన్నాయని వాటి గురించి విద్యార్థులు తెలుసుకుంటే భష్యత్తులో ఎన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో క్లస్టర్యూనివర్సిటి కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.దేవికారాణి, ఆంగ్లవిభాగాధిపతిగా డా.ఎస్ఎం బాషా, ఆంగ్లశాఖ అధ్యాపకులు లలితా,సోని, జో ్యతి, ఇతర అధ్యాకులు నజిరుద్దిన్, ఖాజా మెహిద్దిన్, ముజమిల్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్కో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కొలిమిగుండ్ల, ఏప్రిల్23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామం వద్ద ఉన్న రామ్కో సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణంలో రామస్వామి రాజ జయంతి సందర్భంగా 165 మంది రామ్కో ఉద్యోగులు రక్తదానం చేసినట్లు రామ్కో ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అడ్మిన్ హెడ్ రామరాజు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానం చేసినవారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ మీనాక్షి సుందరం మరియు రామ్కో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంగా చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించారు



కర్నూలు విద్య, ఏ ప్రిల్ 23, ప్రభాతవార్త: పదోవతరగతి పరీక్ష ఫలితాల్లో డోన్పట్టణానికి చెందిన విద్యార్థిని 596 మార్కులు సాధించింది. డోన్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అదే ప్రాంతంలోని టీచర్స్ కాలనీలో ఉశేన్ వలి, మైమున్నిసా దంపతుల కుమార్తె కష్టమైన సబ్జెక్టులను ఇష్టంగా చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చింది. పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణ, సలహాలు, సూచనలు పాటించి అధిక మార్కులు సాధించడానికి సులభమయిందని విద్యార్థిని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఐటిరంగంలో స్థిరపడతానని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా పరీక్ష ఫలితాల్లో రాణించిన విద్యార్థినిని నారాయణ పాఠశాల క ్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాషా అభినందించారు.

## 100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

**తుగ్గలి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:**

జొన్నగిరిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని విద్యార్థులు 22 మంది పదవ తరగతి పరీక్షలు రాయగ 22 మంది ఉత్తీర్ణులై 100శాతం ఫలితాలు సాధించారు. బుధవరం వెలువడిన 2024-25 పది ఫలితాల్లో 519 మమార్కులతో బి.శివప్రసాద్నాయక్ మొదటి స్థానం, 462 మార్కులతో ఎం.ప్రవీణ్ రెండవ స్థానం,422 మార్కులతో ఆర్.సంతోష్ నాయక్, ఆర్.భరత్నాయక్,మూడవ స్థానం సాధించారని వసతి గృహ సంక్షేమ అధికారి డి.రమమేష్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కె.బాబు తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను పలువురు అభినంధించారు.

**మంచి ఫలితాలు సాధించిన ఆర్.ఎస్.పెండెకల్ విద్యార్థులు:**

మండల పరిధిలోని ఆర్.ఎస్.పెండెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి మార్కులు 117 మందికి గాను 98 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.కె.నరేంద్రప్రసాద్ తెలిపారు. ఇందులో 560 మార్కులతో శిల్పా మొదటి స్థానం, 536 మార్కులతో ఎస్.మెహారాజ్ మమూడవ స్థానం సాధించగా, ఆరు మంది 500 మార్కులు సాధించారని ఆయన తెలిపారు.

## ఆస్పరి సబ్ రిజిష్టర్గా శ్రీనివాసులు

**ఆస్పరి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** ఆస్పరి సబ్ రిజిష్ట్రర్గా శ్రీనువాసులు బుధవారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న సబ్ రిజిష్ట్రర్ శశిధర్ కర్నూలకు బదిలి కావడంతో ఆయన స్థానంలో నంద్యాలలో పనిచేస్తున్న శ్రీనివాసులు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య రాకుండా ప్రభుత్వ నిభంధనల మేరకు కార్యాలయంలో పనులు జరుగుతాయని ఆయన తెలిపారు.

## పది ఫలితాల్లో విజయవాణి విద్యార్థుల ప్రభంజనం

**నందికొట్కూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:**

పట్టణంలోని విజయవాణి విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.జి.జయంత్ అనే విద్యార్థి 600లకు 596 మార్కులు సాధించి తాలుకా స్థాయిలో టాపర్గా నిలిచాడని అలాగే డి.రష్మిత 591,ఎస్.అఫ్సిన 590, షహీద్అఫ్రిద్ 586, అబ్దుల్ రహామాన్ 585 మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి తెలిపారు.580కి పైగా మార్కులు సాధించిన వారు 13 మంది, 550కి పైగా 52మంది 500కి పైగా మార్కులు సాధించిన వారు 85 మంది అని ఆయన తెలిపారు.మంచి మార్కులు సాధించిన సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రామసుబ్బారెడ్డి, రామిరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వక్ఫ్బోర్డు చట్టానికి వ్యతిరేకంగా ముస్లీంలు భారీ ర్యాలీ

**నందికొట్కూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు వక్ఫ్బోర్డు చట్టం తెచ్చిందని దానిని వెంటనే రద్దు చేయాలని కోరుతు ముస్లీంలు, వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలో భారీ శాంతి ర్యాలీ చేసి నిరసన తెలిపారు. స్తానిక శాంతిటాకీష్ నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి పటేల్ సెంటర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతు వక్ఫ్బోర్డు చట్ట సవరణను వెంటనే ఉపసంహ్మారించుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 25,26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీం కోర్టుకు తెలుపడం జరిగిందన్నారు. వక్ఫ్ అనేది అల్లాహ్ ఆస్తి అని ముస్లీంలు ఆ ఆస్తికి సంరక్షకులన్నారు. దానిని పర్యవేక్షించే భాధ్యత కలెక్టర్కు ఇవ్వడం ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని వారు తెలిపారు. కేంద్రం వక్ఫ్బోర్డు చట్టం అమలు చేసేంత వరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దశల వారిగా ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానరఫీక్ జామయి, జేపీసీ కో-కన్వీనర్ మౌలానా మహాబూబ్బాష, రషాది, జేపిసి నాయకులు అబుబకర్, సలాంఖాన్,దౌలత్బాష,కమ్యూనిస్టు నాయకులు ఎం.నాగేశ్వర్రావు, వై.నరసింహులు, వి.రఘురాంమూర్తి, పక్కిలి.వెంకటేశ్వర్లు,మహిళా నయకురాలు రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తేనే నాగరాజు, భారీ సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ ఆధ్వర్యంలో భారీ పోలీసు భంధోబస్తు నిర్వహించారు.

## పది ఫలితలలో విజేత పాఠశాల విద్యార్థుల విజయ కేతనం

**ఆస్పరి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలోని విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేసినట్లు కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి తెలిపారు. ప్రణవి 577, రామకృష్ణ577, కార్తీకేయ 575,రామాంజనేయులు 567 మంచి మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని వారు తెలిపారు. అలాగే ఏపి మోడల్ స్కూల్ విద్యార్థి చక్రపాణి 554 మమార్కులు, కస్తూరిభా పాఠశాల విద్యార్థిని ఆశ్విని 549, జోహారాపురంజడ్పీ హైస్కూల్ విద్యార్థి యోగి 540, ములుగందం జడ్పీ హైస్కూల్ విద్యార్థి వసంతకుమార్ 429 మార్కులు సాధించి ఆయా పాఠశాలలో టాపర్లుగా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రదానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినంధించారు.

## జిల్లా మార్కెట్ యార్డు ఏడిని కలిసిన చైర్మన్

**నందికొట్కూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** త్వరలో మార్కెట్యార్డు చైర్మన్ పదవి భాధ్యతలు చేపట్టనున్న వీరం ప్రసాద్రెడ్డి నంద్యాల జిల్లా మార్కెట్యార్డు ఏడి అబ్దుల్ రెహమాన్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. బుధవారం జరగిన ఈ కార్యక్రమంలో పాణ్యం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోవర్ధన్రెడ్డి, మార్కెట్యార్డు సెక్రటరీ రాము తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

**- ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ**

**చాగలమర్రి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**



ఇటీవల పెనుగాలులు, అకాల వర్షాలతో నష్టపోయిన పండ్లతోటల రైతులను ఆదుకుంటామని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ భరోసా ఇచ్చారు. బుధవారం మండలంలోని చిన్నవంగలి, పెద్దవంగలి గ్రామాల్లో నష్టపోయిన బొప్పాయి, అరటి తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాలుకాలో ఎక్కువగా బొప్పాయి, అరటి, మొక్కజొన్న, జామ, మామిడి, రైతులు నష్టపోయారన్నారు. గ్రామాల్లో ఎంతనష్టం జరిగిందనేది అధికారులు అంచనా వేసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లి రైతులను ఆదుకునే విధంగా చూస్తామన్నారు. నష్టపోయిన ఏ రైతు భయపడాల్సిన అవసరంలేదన్నారు. ప్రతి ఒక్కరికి పంటనష్టం అందుతుందన్నారు. మొక్కజొన్న రైతులు కొందరు కెవైసి చేసుకుని ఉంటే వారినీ ఈకెవైసి చేయించిన తర్వాతనే నష్టపరిహారం అందేవిధంగా చూస్తామన్నారు. అధికారులు ఏఏ గ్రామాల్లో ఎన్ని ఎకరాలు పంటనష్టం జరిగిందనేది అంచనా వేయాలని ఆదేశించారు. ఆమె వెంట తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.అన్సర్బాష, గురుశేఖర్రెడ్డి, సంజీవరరెడ్డి, నరేంద్రకుమార్రెడ్డి, అనిల్కుమార్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్గా అంబికా శ్రీ

**చాగలమర్రి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పది ఫలితాల్లో చాగలమర్రి మండల ప్రథమస్థానంలో స్థానిక చైతన్యభారతి ఉన్నతపాఠశాల విద్యార్థిని అంబికాశ్రీ నిలిచింది. ఈ విద్యార్థిని 584/600 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థిని గాయత్రీ 591/600, మద్దూరు ఉన్నతపాఠశాలకు చెందిన షాహీనా 581/600 సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 531మందికి 361మందిఇ ఉత్తీర్ణులై 68శాతం ఉత్తీర్ణులు కాగా ప్రైవేటు పాఠశాలలో 205మందికి గాను 197 మంది ఉత్తీర్ణులై 96శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్భాలో 40మందికి 36 మంది, బాలుర ఉన్నతపాఠశాలలో 196 మందికి గాను 140, బాలికల ఉన్నతపాఠశాలలో 108 మందికి 65మంది, పెద ్దబోధనం ఉన్నతపాఠశాలలో 39మందికి 15మంది, చింతలచెరువు ఉన్నతపాఠశాలలో 25మందికి 17మంది, చిన్నవంగలి ఉన్నత పాఠశాలలో 73మందికి 49మంది, మద్దూరు ఉన్నతపాఠశాలలో 17మందికి 13మంది ఉతీ ్ర్ణులయ్యారు. ప్రైవేటుపాఠశాలలకు సంబంధించి ముత్యాలపాడు బర్డ్స్ ఉన్నతపాఠశాలలో 34మందికి 33మంది, చాగలమర్రి పట్టణంలోని చైతన్యభారతీ పాఠశాలలో 48మందికి 46, సెయింట్ఆన్స్ పాఠశాలలో 42మందికి 39మంది, రాఘవేంద్రపాఠశాలలో 59మందికి 58మంది, అజీం బ్రిలియబంట్ పాఠశాలలో 19మందికి 19బంది విద్యార్థులు ఉతీ ్ర్ణులై వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

# ఆర్యవైశ్యసంఘం నూతన అధ్యక్షులు శ్యాంసుందర్ గుప్తాను సన్మానించిన రాష్ట్రమంత్రి

**నంద్యాల, ఏ ప్రిల్ 23, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా ఆర్యవైశ్యసంఘం నూతన అధ్య క్షుడిగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన బింగుమళ్ల శ్యాంసుందర్‌గుప్తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్, నంద్యాల ఆర్యవైశ్యసంఘం ముఖ్యనాయకులు నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం(రాజ్‌టాకీస్) నందు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్, ఎన్ఎండి. ఫిరోజ్‌లు మాట్లాడుతూ ముందుగా ఆర్యవైశ్యసంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బింగుమళ్లశ్యాంసుందర్‌గుప్తాకు శుభాకాం క్షలు తెలియజేశారు. ఆర్యవైశ్యుల సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ఖచ్చితంగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని వారు తెలియజేశారు. నూతన అధ్యక్షులు బింగుమళ్లశ్యాంసుందర్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యనాయకులు తనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ చేతులమీదుగా సన్మానం అందుకోవడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. అధ్యక్షునిగా ఆర్యవైశ్య సమస్యలపై రాజీలేని పోరాటం చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని తెలియజేస్తూ మంత్రి ఫరూక్ సహకారంతో ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్యసంఘం గౌరవాధ్యక్షులు కౌన్సిలర్ కండె శ్యాంసుందర్‌లాల్, బాలాజికాంప్లెక్స్ సొసైటీ అధ్యక్షులు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, డ్రిస్టిబ్యూటర్ అసోసియేషన్



అధ్యక్షులు శేగుశ్రీనివాసులు, రిటైల్‌మర్చంట్ అసోసియేషన్ కోశాధికారి గెలివిశేఖర్, యోగాగూరుజీ కండె ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డగాళ్లవెంకటేశ్వర్లు, వాసవిదీక్షామండలి అధ్యక్షులు ఇనుగూరరమేష్, కాళికామాత సేవాసమాజ్ అధ్యక్షులు అరవేటి వాసు, వాసవీ జాగృతి క్లబ్ జిల్లా కార్యదర్శి మల్లిపెద్దినాగరాజు, డ్రిస్టిబ్యూటర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శేగురాంసుబ్బయ్య, జిల్లా ఆర్యవైశ్యసంఘం సభ్యులు జనార్దన్, శివశంకర్, సుబ్బారావు, శివ, భద్రిశెట్టి, రవికుమార్, శివపురం సుబ్రమణ్యం, కాళికామాత సేవాసమాజ్ సభ్యులు విజయ్, రమేష్, రంగయ్య, ఆర్యవైశ్యసంఘం కోశాధికారి అడ్డగాళ్లమధు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి : జాయింటుకలెక్టరు విష్ణుచరణ్

నంద్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషిచేయాలని జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింటు కలెక్టర్ చాంబర్‌లో జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఎపిటిడిసి డివిఎం లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ ఎస్ఇ శివప్రసాదరెడ్డి, జిల్లా అటవీ అధికారి నాగమునేశ్వరి, డిఎస్డీఓ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింటుకలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాణ్యం, సంగమేశ్వరం, సంజామల, బోయవాండ్లపల్లె గ్రామాల్లో గతంలో పర్యాటక అభివృద్ధి కోసం భూములను కేటాయించామన్నారు. సదరు భూములను మ్యూటేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పర్యాటక రంగ అభివృద్ధికి కేటాయించిన భూములు దురాక్రమణలకు గురికాకుండ పాణ్యం, సంగమేశ్వరం ప్రాంతాల్లో కంచె ఏర్పాటుచేసేలా ప్రతిపాదనలు తయారుచేయాలని పర్యాటక అధికారిని జాయింటు కలెక్టరు ఆదేశించారు. అహోబిలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2.5ఎకరాల భూమి కేటాయిస్తే అందులో త్రీస్టార్ హోటల్ ఏర్పాటుచేయవచ్చునన్నారు. బండిఆత్మకూరు మండలంలో పదమటూరు గ్రామంలో కెసిఇ



కెనాల్‌కు పరివాహక ప్రాంతానికి చెందిన రెండెకరాలు టూరిజంనకు కేటాయిస్తే అందులో బోటింగ్, చిల్డ్రన్ పార్కు ఏర్పాటుచేస్తే టూరిజం అభివృద్ధి చెందే అవకాశముందన్నారు. సున్నిపెంట ప్రాంతంలో 178ఎకరాల రెవెన్యూ భూములను గుర్తించామని,అందులో పర్యాటకానికి అవసరమైన 50 ఎకరాలు గుర్తించాలని పర్యాటక అధికారిని జాయింటుకలెక్టరు ఆదేశించారు. అదేవిధంగా బెలూం గుహలు, మహానంది, అహోబిలంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అహోబిలం ప్రాంతంలో స్వదేశీ దర్శన్ ఏర్పాటుచేస్తున్నామని అందులో పార్క్, రెస్టారెంట్, ఫిల్మ్‌థియేటర్, తదితర వాటిని ఏర్పాటుచేస్తున్నట్లు పర్యాటక అధికారి జాయింటుకలెక్టరుకు వివరించారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**- పాణ్యం ఎమ్మెల్యే**



**కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః**

మంగళవారం జమ్ముకాశ్మీర్‌లోని పహల్‌గామ్, బైసాన్ ప్రాంతంలో భారతీయ పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తు కొవ్వొత్తుల ర్యాలీ మాదవినగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అమ్మా హాస్పిటల్ సర్కిల్ వరకు క్యాండిల్స్‌తో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరు జనార్ధన్‌రెడ్డి, ఉమ్మడి కూటమి పార్టీ టిడిపి, బిజెపి, జనసేన పార్టీ అర్బన్ వార్డుల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శక్తియాప్‌పై విద్యార్థులకు అవగాహన



**ఆత్మకూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త:**

శక్తి యాప్‌పై విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయురాలు అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుల్ షేక్.నూర్ అహమ్మద్, డబ్ల్యూపిసి స్వాతి తెలియజేశారు. బుదవారం పట్టణంలోని పద్మావతి హైస్కూలు నందు జిల్లా ఎస్పీ, ఆత్మకూరు యస్‌డిపిఓ రామాంజి నాయక్ ఆదేశాల మేరకు శక్తి టీమ్ విద్యార్థినీలకు, మహిళ ఉపాధ్యాయురాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలు, చైల్డ్ సేఫ్టీ కొరకు ఏర్పాటు చేయబడిన శక్తి యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 100, 112, సైబర్ క్రైమ్ 1930, చైల్డ్ మ్యారేజ్స్ 1098, ట్రాఫిక్ విధివిధానాలు తెలియజేశారు. 18 సంవత్సరాలలోపు వయస్సు పిల్లలకు మోటర్ సైకిల్ నడపడానికి ఇవ్వవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముర్తుజావలి, సురేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి ఫలితాల్లో శ్రీగురురాజ విద్యార్థుల ప్రభంజనం

**నంద్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన 2025 పదవతరగతి పరీక్షా ఫలితాల్లో నంద్యాల శ్రీగురురాజా ఇంగ్లీషుమీడియం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో 600 మార్కులకు 597 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తాచాటారని స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలిరెడ్డి బుధవారం వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో అధికమార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో 597 మార్కులు సాధించిన వైవిఎస్.నర్సి రెడ్డి, 595 మార్కులు సాధించిన తిరుమలేశ్వరరెడ్డి, 591 మార్కులు ఎస్.అబ్దుల్ ఇహ్మాన్ సాధించగా 590 మార్కులు ఎక్కువ మంది సాధించారని షేక్‌షావలిరెడ్డి వెల్లడించారు. అలాగే పాఠశాలకు చెందిన విద్యార్థులు 590 మార్కులు పైగా 6గురు, 580మార్కులు పైగా 33మంది, 550 మార్కులుపైగా 109 మంది 500 మార్కులు పైగా 256 మంది సాధించారన్నారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 500 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు సహకరించిన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు హార్థికశుభాకాంక్షలు తెలియజేశారు.

## కొంతలపాడు గ్రామ దేవరలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః**

కరూ ్నలు రూరల్ మండలంలోని ఆర్ కొంతలపాడు గ్రామంలో జరిగిన గ్రామ దేవరలో ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. గ్రామ టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు ఆయనకు ఘనస్వాగతం పలికి పూలమాలలు, శాలువలతో సన్మానించారు. అనంతరం ఎంపీ బస్తిపాటి నాగరాజు గ్రామ దేవతలైన మారెమ్మ, కర్రెమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ వెంట గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లద్దగిరిలో బెల్టు షాపుపై దాడి..

**- అక్రమ మద్యం పట్టివేత**

**- డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్య హెచ్చరికతో కదిలిన ఎక్సైజ్ శాఖ**

**కోడుమూరు,ఏప్రిల్ 23, ప్రభాతవార్త ః**

సాక్షాత్తు డోన్ శాసన సభ్యుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డే తన స్వంత వూరిలో అక్రమ మద్యం అమ్ముతుంటే మీరంతా ఏమి చేస్తున్నారని కోపాద్రికులై ఇక్కడున్న లోకల్ పోలీసులు,ఎక్సైజ్ శాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పత్రికల్లో వచ్చిన వార్తలపై స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులల్లో కదలికలు వచ్చాయి. ఈ మేరకు ఆగ మేఘాల మీద కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టు షాపుపై కోడుమూరు ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం ఉదయం దాడులు చేశారు. ఈ దాడిలో అక్కడ నిల్వ ఉన్న 8 బీర్లు,13 కేరళ మాల్ట్ విస్కీ,15 బెంగుళూర్ విస్కీతో పాటు మొత్తం 36 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సి.ఐ ఎం.మంజుల తెలిపారు. ఈ మేరకు అక్రమ మద్యం అమ్మకాలను సాగిస్తున్న రాజశేఖర్,లక్ష్మన్నలను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు ఈ దాడులల్లో కోడుమూరు ఎక్సైజ్ శాఖ ఎస్.ఐ చంద్రమోహన్, లక్ష్మీతో సిబ్బంది పాల్గొన్నారని వివరించారు. ఇది ఇలా ఉండగా లద్దగిరిలో అధికారుల దాడులల్లో బయటపడ్డ మద్యం బ్యాటిల్స్‌ను గుర్తించి ఆ మద్యం ఏ .. షాపుదో విచారించి ఆ దుకాణంపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఇదే వూపుతో ఒక లైసన్స్‌కు రెండు మద్యం దుకాణాలపై కూడా దాడులు చేయాలని కోరుతున్న స్థానికులు ః** కోడుమూరు ఎక్సైజ్ శాఖ పరిధిల్లోని క్రిష్ణగిరి మండలంలో ఏర్పాటైన మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను గాలికొదిలేసి వారు ఒక లైసన్స్‌కు మరోక రెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసిన వాటిపై కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేయడంతో పాటు ప్రభుత్వ విధించిన షరతులతో వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని కూడా స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా సర్కిల్ పరిధిలో అడ్డద్దింగా సాగిస్తున్న బెల్టు షాపులపై దాడులు చేయాలని కోరుతున్నారు.

## పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన ఉత్తీర్ణత

**- మోడల్ స్కూల్ మినహా మిగతా పాఠశాల్లో పడిపోయిన ఉత్తీర్ణత**

**బనగానపల్లె, ఏప్రిల్23, ప్రభాతవార్త:**

ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో బనగానపల్లె మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల సరైన ఫలితాలు సాధించలేక వెనుకబడిపోయారు. ఒక మోడల్ స్కూల్ మినహా ఇల్లూరుకొత్తపేట, యాగంటిపల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిపోయింది. మోడల్ స్కూల్‌లో 74 మంది పరీక్షకు హాజరుకాగా 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 12 మంది 500కు పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు. ఇల్లూరుకొత్తపేట ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత కొంతమేర తగ్గింది. 63మంది విద్యార్థులకు గాను 48 మంది మాత్రమే పాసయ్యారు. ఏడు మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత శాతం 118 మంది విద్యార్థులకు గాను 57 మంది ఉత్తీర్ణత సాధించగా 47.5 ఉత్తీర్ణత నమోదైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ముగ్గురు విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారు. యాగంటిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 47 మంది విద్యార్థులకుగాను 28 మంది ఉత్తీర్ణత సాధించగా 60 శాతం మాత్రమే ఉత్తీర్ణత రాగా ఐదు మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మోడల్ స్కూల్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మహబూబ్ బాషా అనే విద్యార్థి 565 మార్కులు సాధించడంతో పాఠశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మి విద్యార్థిని అభినందించారు.

## ఫెయిల్ అయ్యాడనే మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



పదోతరగతిలో ఫెయిల్ అయ్యాయనే మనస్తాపంతో ఆలూరుకు చెందిన సిద్దప్ప అనే విద్యార్థి బుధవారం ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గుర్తించిన తల్లిద ండ్రులు హుటాహుటిన ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బళ్లారి ఆసుపత్రికి తరలించారు.

## శ్రీజ్ఞానసరస్వతీదేవి ఆలయం ప్రారంభించిన మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి దంపతులు



**పగిడ్యాల, ఏప్రిల్ 23,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం శ్రీజ్ఞానసరస్వతీదేవి ఆలయాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి, శ్రీమతి బైరెడ్డి భారతమ్మలు ప్రారంభించారు. శ్రీజ్ఞానసరస్వతీదేవి ఆలయాన్ని గ్రామపెద్దలు కాటం వెంకట్రామిరెడ్డి, ఆధ్వర్యంలో నిర్మాణం చేశారు. ముఖ్యఅతిథిగా తెలుగదేశం పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి దంపతులను ఆహ్వానించి వేదపండితులు తెలకపల్లి రఘురామశర్మ పర్యవేక్షణలో అర్చకులు నూతన ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి బైరెడ్డి దంపతులచే ఆలయాన్ని ప్రారంభించి జ్ఞానసరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్టచేయించారు. బైరెడ్డి రాజశేఖరెడ్డి దంపతులు శ్రీజ్ఞానసరస్వతి దేవికి తొలి ప్రత్యేక విశేషపూజలు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనను వారు తిలకించారు. అనంతరం గుడినిర్మాణ దాతలు కాటం వెంకట్రామిరెడ్డి, సుదర్శనమ్మ, కుమార్తె కాటం నికితరెడ్డి, విగ్రహదాతలు పైరెడ్డి భాను దీపారెడ్డి, ప్రశాంతరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యాబాయి, ఉపాధ్యాయ బృందం, కొనేటమ్మపల్లె రఘునాథరెడ్డి, విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజు, గ్రామస్తులు బాల నారాయణ, సుబ్బారావు, దుబ్బన్న, డాక్టర్ కరీం, రంగడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా.. కట్టెల తిప్పన్నతాత రథోత్సవం..!

**ఆస్పరి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిగిలి గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా వెలసిన శ్రీశ్రీ కట్టెల తిప్పన్నతాత రథోత్సవం బుధవారం కన్నుల పండుగగా జరిగింది..ఆలయ ధర్మకర్త రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి గంగపూజ, ఆకుపూజ, కుంకుమార్చన, పుష్పాభిషేకం, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున ప్రభోత్సవం చేశారు సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో తీసుకువచ్చి రథోత్సవంలో కూర్చోబెట్టి స్వామివారి నామస్మరణతో భక్తులు రథోత్సవాన్ని ఈశ్వర దేవాలయం వరకు తీసువెళ్ళి పూజలు చేసి తిరిగి యధాస్థానానికి చేరుకుంది.ఈ రథోత్సవాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాలు బిణిగేరి, నగరూరు, శంకరబండ, హాలిగేర,తంగరడోణ, గ్రామాల భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సి.ఐ.మస్తాన్‌వలి గట్టి భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, ఎంపిటిసి రాధాకష్ణ, నాగేశ్వర్‌రావు,ఫీల్డు అసిస్టెంట్ రాము, టిడిపి



నాయకులు మూలింటి చంద్రశేఖర్ చౌదరి, మల్లేష్‌గౌడ్, ప్రభాకర్, రామదాసు, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ రామాంజనేయులు, ఐటిడిపి నాయకులు వేణు, యువరాజు, మల్లి, లక్ష్మన్న, శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**తిప్పన్నతాతను దర్శించుకున్న ఎమ్మెల్యే:**

మండల పరిధిలోని చిగలి గ్రామంలో వెలసిన శ్రీ కట్టెల తిప్పన్నతాత రథోత్సవం సంధర్భంగా ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా చిగలికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ జయమ్మ, ఎం.పి.టి.సి. రాధాకృష్ణ, స్తానిక నాయకులు ఎమ్మెల్కేకు బాణాసంచ కాల్చుతు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.



ఈ కార్యక్రమంలో వైసిపిఇ మండల కన్వీనర్ బసవరాజు, బినిగేర సర్పంచ్ వెంకటేష్, వైసిపి నాయకులు లక్ష్మన్నన, మునిస్వామి, పురుషోత్తంరెడ్డి, దత్తాత్రేరెడిఇ, నాయుడు, మసాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 100శాతం ఉత్తీర్ణత సాధించిన బాల అకాడమి విద్యా సంస్థ




**నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షలో ఫలితాల్లో సరిలేరు.. మాకెవ్వరు అంటూ 100శాతం ఉత్తీర్ణత అత్యధిక మార్కులు సాధించి చరిత్ర సృష్టించిన బాల అకాడమీ విద్యా సంస్థ విద్యార్థులు. బుధవారం 2024-25 పదవ తరగతి పరీక్షలో హాజరైన 74 మందికి 74 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో 592 మార్కులతో షేక్ ఆసియా ప్రథమ స్థానంలో నిలువగా 588 మార్కులతో బి.మధునాని ద్వితీయ స్థానంలో నిలిచాడు. 550కి పైగా 225 మంది, 500కిపైగా 45 మంది ఉత్తీర్ణులయ్యారని కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత తెలిపారు. వందశాతం ఉత్తీర్ణత సాధించన విద్యార్థులను రాష్ట్ర మంత్రి వర్యులు ఎస్.ఎం.డి.ఫరూక్ అభినంధించారు

## నాటుసారా తయారు చేస్తే జైలుకే

**- 370 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం...**

**- 15 లీటర్ల నాటుసారా స్వాధీనం..**



**ఆదోనిలీగల్, ఏప్రిల్23, ప్రభాతవార్త;** నాటుసారా తయారు చేస్తే జైలుకు తరలిస్తామని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ హెచ్చరించారు. మండలంలోని గువ్వమ్మ సందు కొండల్లో నాటుసారా స్థావరంపై బుధవారం దాడులు చేసి 370 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 15 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ తెలిపారు. ఈ దాడుల్లో ఆదోని పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన బోయ వెంకటేష్‌ను అరెస్టు చేశామని, బుడ్డ తిమ్మప్ప పారిపోయాడన్నారు. కుమ్మరిగేరికి చెందిన కిరాణా వ్యాపారి రాంప్రసాద్, బుడ్డ తిమ్మలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించి నాటుసారా తయారు చేసినా, అమ్మినా, సరఫరా చేసినా, నాటుసారా తయారీదారులకు బెల్లాన్ని అధిక మొత్తంలో విక్రయించినా కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక యంత్రాలు వాటి ఉపయోగించే విధానంపై మాక్ డ్రిల్




**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః**

కరూ ్నలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్యసిబ్బందితో 21 నుండి 25 వరకు ఫైర్ వీక్ సందర ్భంగా బుధవారం వైద్యసిబ్బందితో మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆసుపత్రిలో అగ్నిప్రమాదం జరిగితే ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు అగ్నిమాపక యంత్రాలు ఏవిధంగా ఉపయోగించాలి మరియు ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవడానికి హౌస్‌సర్జన్స్ మరియు సెక్యూరిటీ, శానిటేషన్, నర ్సింగ్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, సింధు సుబ్రమణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, ఎస్పీఎం డిపార్టుమెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అరుణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

## మరో మారు వికాసించిన వికాస్




**కోవెలకుంట్ల, ఏప్రిల్ 23,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణంలో ని గుంజలపాడు రోడ్డు ఉన్న వికాస్ స్కూలు మరో మారు పదవ తరగతి మార్కులు అదికంగా సాదించి విజయ డంఖా మ్రోగించి మరో సారి తమ పాఠశాలను పరిమళింపి చేస్తు వికసించ చేశారు. మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షలో కోవెల కుంట్ల వికాస్ స్కూలు నుండి 26 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారని పాటశాల కరస్పాడెంట్ వినోద్‌కుమారు చెప్పారు. ఇందులో 26మంది మొత్తం ఉతీర్ణ సాదించారని చెప్పారు.అందులో ముస్ఫావలి అనే విద్యార్థి 600లకు 589 మార్కుల సాదించి టౌన్‌లో పాటశాలను రెండవ స్థానములో నిలిపారని చెప్పారు.అలాగే హర్శిత 584 మార్కులు చరన్ 583 మార్కులు సాదించి పాటశాల ఖ్యాతిని మరో మారు వికాస్‌ను వికసింప చేశారని చెప్పారు.

## నారాయణ పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన

**కర్నూలు విద్యా, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః**

2024-25 విద్యాసంవత ్సరం పదవతరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక మాదవనగర్‌లోని నారాయణ పాఠశాల విద్యార్థులు ఉత్తమప్రతిభ కనబరిచారని క్లస్టర్ అన్వర్ బాష తెలిపారు. పది ఫలితాల్లో రాణించిన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అద్యక్షతన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ముందుగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన అనంతరం క్లస్టర్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో స్కూల్ తరుపున 590 మార్కులు, ముగ్గురికి, 580 మార్కులు 7 మందికి, 550మార్కులు 26 మందికి, 500 మార్కుఉలు 49 మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రణాళికబద్ధమైన పరీక్షలు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం వల్ల అత్యుత్తమ మార్కులు సాధ్యమయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు.

